

మేల్కొండి.. చదువుకోండి.. సమాజం కట్టుబాట్లను దాటి స్వేచ్ఛను సాధించండి

- సావిత్రీబాయి పూలే


REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 91 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (24-04-2022) | పేజీలు : 11


# జగన్ రెడ్డి దమ్ము ఏంటో.. జనసేన దమ్ము ఏంటో చూపిద్దాం..

- కౌలు రైతుల కష్టాలు ఆలకిస్తూ... ఇంటింటికీ వెళ్లి పలకరింపు...
- ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాల్లో భరోసా నింపుతూ....
- ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో సాగిన పవన్ కళ్యాణ్ కౌలు రైతు భరోసా యాత్ర
- 41 మంది కౌలు రైతుల కుటుంబాలకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం



**పశ్చిమ గోదావరి, (జనస్వరం) :** అప్పుల బాధలు తాళలేక కౌలు రైతుల జీవితాలు అర్ధంతరంగా రాలిపోతుంటే.. ఆ కుటుంబాలు పలుకరించే దిక్కులేక, పట్టించుకునే నాధుడు లేక ఇబ్బందులు పడుతున్న వేళ మీ కోసం నేనున్నానంటూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చారు. మొన్న అనంతపురం జిల్లాలో 30 మంది కౌలు రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన ఆయన., ఇప్పుడు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రోడ్డున పడిన అన్నదాతల కుటుంబాలలో ధైర్యం నింపారు. శనివారం జిల్లాలో నిర్వహించిన జనసేన కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా దెందులూరు, చింతలపూడి నియోజకవర్గాల్లో బలవన్మరణాలకు పాల్పడిన కౌలు రైతుల ఇళ్లకు వెళ్లి ఆ కుటుంబాల కష్టాలు ఆలకించారు. కౌలు రైతుల కన్నీరు తుడిచేందుకు జనసేన పార్టీ ఉందన్న ధైర్యాన్ని నింపారు. ఇంటింటికీ వెళ్లి కష్టాల్లో ఉన్న ఆ కుటుంబాలను పలుకరిస్తూ.. ఆత్మహత్యలకు గల కారణాలను ఓపికగా ఆలకించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న ఆ కుటుంబాలకు జనసేన పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం ఎందుకు అందలేదో విచారించి, వారికి న్యాయబద్ధంగా అందాల్సిన రూ. 7 లక్షల పరిహారం అందే ఏర్పాటు చేయాలని జిల్లా నాయకత్వానికి సూచించారు. మార్గమధ్యంలో జానంపేట నుంచి లింగపాలెం వరకు ఐదు కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందచేశారు. చింతలపూడిలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మరో 35 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందచేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, దెందులూరు నియోజకవర్గం జానంపేట గ్రామానికి చెందిన కౌలు రైతు నెరుసు మల్లికార్జునరావు సాగు నష్టాలు, ఆర్థిక ఇబ్బందుల నేపధ్యంలో ఆత్మహత్య చేసుకున్నారు. కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా జానం పేటలోని మల్లికార్జునరావు కుటుంబాన్ని పరామర్శించారు. ఆత్మహత్యకు గల కారణాలను ఆయన భార్య శివదుర్గను అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబాన్ని ఓదార్చి రూ. లక్ష ఆర్థిక సాయం అందచేశారు. ఆ కౌలు రైతు బిడ్డల భవిష్యత్తుకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సాయం అందే వరకు వదిలిపెట్టమని హామీ ఇచ్చారు.

**కౌలు రైతు బిడ్డ చదువు బాధ్యత తీసుకుంటాం**

చింతలపూడి నియోజకవర్గం, ధర్మాజీగూడెంలో మరో కౌలు రైతు దాసరి రాజారావు కుటుంబాన్ని పవన్ కళ్యాణ్ పరామర్శించారు. ఆరు ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసి అప్పులపాలైన రాజారావు ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు వయసు మళ్లిన తల్లిదండ్రులు, కుమారుడు ఉన్నారు. తండ్రి శ్రీ సుసి, తల్లి శ్రీమతి మరియమ్మలను ఓదార్చి ఆ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయాన్ని చెక్ రూపంలో అందించారు. చిన్నారి అఖిల్ చదువు బాధ్యతలను జనసేన పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

**బిడ్డల భవిష్యత్తు బాధ్యత మాదే**

మతంగూడెంకు చెందిన కౌలు రైతు కాకొల్లు బాబురావు అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకున్నారు. బాబురావు మరణం తరువాత తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి భరోసా కల్పించేందుకు జనసేన పార్టీ తరఫున రూ. లక్ష ఆర్థిక సాయాన్ని పవన్ కళ్యాణ్ ఆయన భార్య శ్రీమతి వెంకటేశ్వరమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా కుమార్తెలు ముగ్గురినీ పలకరించిన పవన్ కళ్యాణ్ వారి చదువుల గురించి ఆరా తీశారు. బిడ్డల చదువులకు ఎటువంటి ఆటకం ఏర్పడకుండా జనసేన పార్టీ బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం నుంచి అందాల్సిన రూ.7 లక్షల నష్టపరిహారం అందేలా అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావుకు సూచించారు. చింతలపూడి నియోజకవర్గం, సుందరరావు పేటకు చెందిన కౌలు రైతు యర్రా రాంబాబు రెండు సంవత్సరాల క్రితం అప్పులపాలై ఆత్మహత్యకు పాల్పడ్డారు. కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా రాంబాబు తల్లి సుబ్బమ్మ ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి,

మిగతా 3లో..


పేదల భూమిని కబ్జా చేస్తున్న వైసీపీ నాయకులు - 4లో

పెంచిన కరెంటు ఛార్జీలపై నిరసన - 6లో

“బాదుడే బాదుడు - ఇది జగనన్న బాదుడుకు” నిరసనలు - 7లో

ఎమ్మెల్యే కన్నబాబు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి - 8లో

పవన్ కళ్యాణ్ పర్యటనకు ఆటంకాలు కలిగించే ప్రయత్నం - 9లో








# విద్య ప్రామాణికమా..? రాజకీయమా..?




## ఎడిటోరియల్

ఏపీ సీఎం జగన్ పేద పిల్లలు కూడా చదవాలి అని పేదవారిని ఉద్ధరించాలని 'జగనన్నన్న విద్యా కానుక' ను ప్రారంభించారు. 'జగనన్న విద్యా కానుక' అనేది 10 వ తరగతి వరకు పాఠశాల పిల్లలకు ప్రభుత్వ పథకం, లక్షలాది మంది విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు, బూట్లు, సాక్స్, బెల్టులు, పాఠశాల సంచులను సరఫరా చేస్తుంది. 42.3 లక్షల మంది విద్యార్థులకు విద్యార్థి కిట్లను అందించారు. దీని ధర ప్రభుత్వానికి ఏడాదికి 650 కోట్ల రూపాయలు, అనగా ఐదేళ్లకు 3250 కోట్లు..1,600/- ఖర్చుతో, ప్రతి విద్యార్థి కిట్‌లో మూడు జతల యూనిఫాం దుస్తులు, ఒక జత బూట్లు, రెండు జతల సాక్స్, ఒక బెల్ట్, ఒక సెట్ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు మరియు పాఠశాల బ్యాగ్ ఉంటాయి. అమ్మ ఒడి కింద పేద పిల్లల తల్లులకు అని చెప్పి పాఠశాలకు పంపినందుకు రూ. 15 వేలు పంపిణీ చేశారు. అవి నిజంగా పేదవారికి అందాయా లేక అవి అందుకోడానికి జనాలు పేదవారీగా మారారా అనేది అందరికీ విదితమే. రూ.6,500 కోట్లు అమ్మఒడి పథకం వల్ల 43 లక్షల మంది తల్లులు, వారి వల్ల ఒక రాజకీయ పార్టీ లబ్ధి పొందారు. నాడు-నేడు పథకం కింద 45,000 ప్రభుత్వ పాఠశాలలు పునరుద్ధరించబడతాయి అని చెప్పారు. ఇప్పటికీ 3600 కోట్లు ఖర్చు అయ్యింది.

అమ్మ ఒడి వల్ల ఎవరు బాగు పడ్డారు? సంక్రాంతి ముందు వేసే అమ్మ ఒడి ఆర్థికంగా ఉపయోగపడి అది వేసిన ముఖ్య ఉద్దేశం పక్క దారి పట్టింది. అప్పుడే విడుదల అయినా రెండు సినిమాలు బాగా లాభపడ్డాయి తప్ప, పేద తల్లులు పిల్లలని బడులకు పంపాలని చెప్పిన విషయం పూర్తిగా నీట కలిసింది. దానికి బదులు మనం ఒకసారి జనసేన మ్యానిఫెస్టోలో చూస్తే, ఒకటవ తరగతి నుంచి పీజీ వరకు ఉచిత విద్య, ఉచిత రవాణ సదుపాయం, విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరిట క్యాంటీన్లను ఏర్పాటు చేసిన నాణ్యమైన ఉచిత భోజనం, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఏర్పాటు, విద్యార్థుల తెలివితేటలను బయటకు తీయడానికి ఇంక్యుబేషన్ సెంటర్లు, ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తాం. ఆ పదిహేను వేలల్లో ప్రతీ పైసా కేవలం విద్యకే, విద్యకు మాత్రమే ఉపయోగపడేది. నిజానికి విద్యార్థులకు కావాల్సింది ఉచితంగా ఇచ్చే పుస్తకాలు బ్యాగులు కాదు, అంత చదివాక దాని వల్ల సమకూరే ప్రయోజనాలు. పేదింటి విద్యార్థికి ఆర్థికంగా బలం చేకూరితే ఒక కుటుంబంతో పాటు, సమాజంలో BPL (Below poverty line) లో ఉండే ఒక కుటుంబం బయట పడినట్టు.

దీనికి తగట్టుగా జనసేన ఏది ఉచితం ఇవ్వాలో అది మాత్రమే ఉచితంగా ప్రకటించింది. మొన్న జరిగిన గ్రామ వాలంటీర్ల పరీక్షల్లో ఒక్కొక పరీక్షకి 300-400 రూ. ఫీజు గా తీసుకున్నారు.దీనిని కూడా జనసేన అన్ని పరీక్షలకు ఒకటే ఫీజు అని పేర్కొన్నది. కేంద్ర ప్రభుత్వం కూడా వచ్చే ఏడాది నుంచి %జజు% ప్రక్రియలో భాగంగా అమలు చేయాలనే ఆలోచనలో ఉంది,ఇదే కాకుండా జనసేన మ్యానిఫెస్టోలో ఉన్న చాలా అంశాలు నూతన విద్యా ప్రణాళికలో పరిగణలోకి తీసుకున్నామని స్వయంగా కేంద్ర మంత్రి చెప్పిన సంగతి విధితమే! వచ్చే ఏడాది నుంచి సీఈటీ ప్రక్రియలో భాగంగా అమలు చేయాలనే ఆలోచనలో ఉంది. ఇదే కాకుండా జనసేన మ్యానిఫెస్టోలో ఉన్న చాలా అంశాలు నూతన విద్యా ప్రణాళిక లో పరిగణలోకి తీసుకున్నామని స్వయంగా కేంద్ర మంత్రి చెప్పిన సంగతి విధితమే!

ఇక అసలు విషయానికి వద్దాం. ఇది శ్రీకాకుళం జిల్లాలో ఒక ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల. ఇందులో కేవలం రెండు గదులు ఉంటాయి. ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవు. కనీసం ఒక మూత్రశాల కూడా లేదు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు బోధిస్తారు. ఇద్దరు మాష్టార్లు. ఉండే విద్యార్థులు సుమారు పది మంది. ఇప్పుడు ఇలాంటి పాఠశాలలు జిల్లాకి ఎన్ని ఉంటాయో ఒకసారి ఆలోచించండి. ఈ పాఠశాల ఉన్న ఊరు జనాభా సుమారుగా ఆరు వందల మంది. దురదృష్టవశాత్తు ఇలాంటి పాఠశాలలు జిల్లాకి చాలా ఉంటాయి. మండల, జిల్లా ఉన్నత పాఠశాలలు చాలా తక్కువ.నాడు నేడు కార్యక్రమం ఇలాంటి పాఠశాలల వరకు రాదు. పట్టణాలలో రోడ్డు పక్కన ఉన్న పాఠశాలలకు రంగులు వేయడంతో ఆగిపోతుంది.

అసలు బోధనే లేని ఇలాంటి పాఠశాలల్లో ఆంగ్ల బోధన ఎంతవరకు చెప్పగలరు ఒకసారి ఆలోచించండి. అయినా చాలా మంది అనుభవజ్ఞులు, పరిశోధకులు మాతృ భాష విద్యార్థి ఎదుగుదలకు, సృజానత్మకతకు ఎలాంటి అడ్డు కాదనీ చెప్తూనే వస్తున్నారు, "నా శరీరం యొక్క లయ నా మాతృభాషతో సమానం. ఈ లయలోనే నేను పవిత్రతను కనుగొంటాను, విశ్వంలో ప్రతిచోటా ఉన్న నా తల్లి వద్దకు తిరిగి రాగలను. మీ పిల్లలు వారి మాతృభాష యొక్క మూలాధారాలలో సరిగ్గా చదువుకునేలా చూడండి, ఆపై వారిని ఉన్నత విద్యా విభాగాలకు వెళ్లనివ్వండి" అని నల్ల సూరీడు నెల్సన్ మండేలా చెప్పిన మాటలు గుర్తు చేసుకుందాం!! అంతర్జాతీయ ప్రమాణాలు అనే నెపం పెట్టుకుని రాజకీయాలు చేయడం తప్ప ఇందులో ఎలాంటి సదుద్దేశం లేదు. పాఠశాలల్లో, అది కూడా నిన్నటి వరకు తెలుగులో బోధించే ఉపాధ్యాయులు చెప్పే ఆంగ్ల బోధన వల్ల విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలు అందుకుంటారు అని నేనైతే అనుకోవడం లేదు.అంతర్జాతీయ ప్రమాణాలు అంటే కేవలం ఆంగ్లం కాదు కదా!! కలుపుగోరుతనం, నాయకులకు ఉండే లక్షణాలు ఇవన్నీ ఉండాలి. మనం చూసే ఏ అంతర్జాతీయ సంస్థ అయినా అది ప్రపంచ బ్యాంక్ కావచ్చు, యూఎన్ఓ కావచ్చు సీఈఓలను దేశ విదేశాల నుంచి ఎన్నుకుంటారు.వాళ్లందరినీ కేవలం ఆంగ్లం చూసే ఎంచుకోరు కదా,ఇక్కడ ఎవరూ ఆంగ్ల మాధ్యమానికి వ్యతిరేకం కాదు,కానీ ఆ అవకాశం పూర్తిగా తల్లిదండ్రులకు విడిచిపెట్టాలి,అది పూర్తి స్వతంత్ర హక్కు, పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని నిర్మూలించి తల్లిదండ్రులకు వేరే అవకాశం లేకుండా చేసే ప్రయత్నం చేస్తుంది ప్రభుత్వం!! చూసే ఏ అంతర్జాతీయ సంస్థ అయినా అది ప్రపంచ బ్యాంక్ కావచ్చు, యూఎన్ఓ కావచ్చు సీఈఓలను దేశ విదేశాల నుంచి ఎన్నుకుంటారు.వాళ్లందరినీ కేవలం ఆంగ్లం చూసే ఎంచుకోరు కదా, ఇక్కడ ఎవరూ ఆంగ్ల మాధ్యమానికి వ్యతిరేకం కాదు, కానీ ఆ అవకాశం పూర్తిగా తల్లిదండ్రులకు విడిచిపెట్టాలి. అది పూర్తి స్వతంత్ర హక్కు, పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని నిర్మూలించి తల్లిదండ్రులకు వేరే అవకాశం లేకుండా చేసే ప్రయత్నం చేస్తుంది ప్రభుత్వం!!

ఇదంతా ఎందుకు అమెరికా వెన్నులో వణుకు పుట్టించిన చే గువేరా యూఎన్ఓ స్పీచ్ అతను తన మాతృ భాషలోనే ఇచ్చాడు.మన దేశం నుంచి యూఎన్ఓకి వెళ్ళిన చాలా మంది తమ తమ మాతృ భాషలోనే తమ తమ భావాలని వ్యక్త పరుచుకున్నారు! కేవలం ఆంగ్లంలో చదివితే అంతర్జాతీయ ప్రమాణాలు, ర్యాంకులు, ఉద్యోగాలు వచ్చేస్తాయి అంటే గేట్, ఐఐటీ కోచింగులు ఎందుకో మరి వారే తెలియజేయాలి. ఇలా పదిమంది ఇరవై మంది విద్యార్థులు ఉండే పాఠశాలలకు విద్యా కానుక అని తమ స్వప్రయోజనాల కోసం పుస్తకాల పంపిణీ చేయడం ఎంత లాభం సమకూరుస్తుంది? ఆ పాఠశాలలో ఉండే ఇద్దరూ మాష్టార్లు పొద్దున్నే పాఠశాల తలుపులు తీసి అరుగు మీద కూర్చుని ఊర్లో ఉన్న పెద్ద మనుషులతో కలిసి రాజకీయాలు మాట్లాడుకుంటూ ఉన్న విద్యార్థులను స్వప్రయోజనాల కోసం వాడుకుంటూ, ఇంటి పనులకు వినియోగించుకుంటూ వాళ్ల భవిష్యత్తుని అంధకారంలోకి నెట్టేస్తున్నారు. వాళ్లకి బుద్ధి బాగుంటే ఒక రెండు ముక్కలు చెప్తారు, లేకపోతే ముందే సెలవు ప్రకటించి వెళ్ళిపోతారు. గట్టిగా ఏదైనా అడిగితే కులాన్ని తీసుకొస్తారు!

ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం పెట్టడం వల్ల పుస్తకాలు పంపిణీ చేయడం వల్ల అటెండెన్స్ పెరుగుతుందని చెబుతున్నారు. కానీ కనీస మౌలిక సదుపాయాలు లేకుండా, వసతులు లేకుండా, కనీసం మంచి బ్లాక్ బోర్డ్ లేకుండా, ఏ తల్లితండ్రులైన ఎలా చేరుస్తారు. ఇప్పుడు ఎంత పల్లెటూరైనా ఆ దగ్గరలో ఉండే చిన్న పట్నంలో ఖచ్చితంగా ఓ ప్రైవేట్ పాఠశాల ఉంటుంది. కష్టమో నష్టమో ఆ ప్రైవేటు పాఠశాలలో పిల్లల్ని చేర్చడానికి చూస్తారు తప్ప ఇలాంటి పాఠశాల పంపిస్తారా, కనీసం ఆ మాస్టార్ల చుట్టూ చేరి మాట్లాడే పెద్ద మనుషులు అయినా తమ పిల్లలను పాఠశాలల్లో చేరుస్తారు?? ఖచ్చితంగా చేర్పించారు. మరి ఈ ఆంగ్ల మాధ్యమం అని కోట్లు కోట్లు ఖర్చు పెట్టడంలో ఆంతర్యమేమిటి అనేది సగటు సామాన్యుడు గమనించాలి. పుస్తకాల పంపిణీ అని బ్యాగులు షూ, బెల్టులు అని కోట్లు కోట్లు ఖర్చు పెట్టడంలో ఆంతర్యమేమిటి అనేది సగటు సామాన్యుడు గమనించాలి.

మన రాష్ట్ర ఆర్థిక శాఖ కాగ్ నివేదిక ప్రకారం పన్నెండు నెలల్లో ఖర్చు పెట్టాల్సిన మొత్తం కేవలం ఏడు నెలల్లో ఖర్చు చేశారు. కేవలం విద్య కోసం అమ్మ ఒడి కోసం ఒక సంవత్సరానికి 6,500 కోట్లు ఖర్చు చేశారు. పుస్తకాలని బ్యాగులని షూ లని సంవత్సరానికి సుమారుగా 650 కోట్లు అధిక ఖర్చు. ఇవేవీ బడ్జెట్లో పేర్కొన్న ఖర్చు కాదు, అదనపు ఖర్చు. వేరే పథకం నుంచి ఇటు తర్జుమా చేసిన ఖర్చు, కేంద్ర ప్రభుత్వం సర్వ శిక్ష అభియాన్ కింద పేర్కొన్న మొత్తం 60 శాతం ఇటు మళ్లించి జగనన్నన్న విద్యా కానుక, వైఎస్సార్ కిట్లు అని సొంత డబ్బా వేసుకోవడంతో నిజంగా పేద పిల్లల మీద ప్రేమ లేక ఇంకేమైనా విషయం ఉందా అనేది తెలుస్తుంది. విద్యార్థుల మీద అంత ప్రేమ ఉంటే డిజిటల్ లైబ్రరీలు, వ్యాయామ మైదానాలు, విద్యార్థులకు జిజ్ఞాస కలిగించే కార్యక్రమాలు చేపట్టాలి. అంతే కానీ, అకౌంట్ లోకి డబ్బులు వేశాం రోజూ బడికి రండి అంటే ఎవరు వస్తారు ?

బోధించడం బాధించడం లా అనుకుని పాఠశాలకు వెళ్లే ఉపాధ్యాయులు, కూర్చోవడానికి రాయడానికి సరైన సౌకర్యాలు లేని పాఠశాలలు, వర్షాలు గట్టిగా పడితే కారిపోయే పైకప్పు ఉన్న పాఠశాలలు, సరైన సైన్స్ ల్యాబ్ లు, శారీరిక శిక్షణ కోసం గ్రౌండ్లు లేని పాఠశాలల్లో పుస్తకాలు, షూలు, బ్యాగులు వాటి మీద మన రంగులు పక్కన అమాయకంగా ఒక చిరు నవ్వు ఉన్న ఫోటోలు ముఖ్యమా లేక ఏది ముఖ్యమో అనే అంశం ఎవరు ఎరుగకా కాదు! ఇంతవరకూ ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి బహుశా ఏ రాజకీయ నాయకుడు చేయనటువంటి విద్యా వ్యాపారం, విద్యతో రాజకీయాలు చూస్తున్నాం. దేశం కోసం అహర్నిశలు పాటు పడే, మరణం పొందేవరకు దేశం కోసం విద్యార్థుల కోసం పాటు పడిన భారతరత్న అబ్దుల్ కలాం లాంటి వారి పేరు మీద ఉన్న పథకాలని పేరు మార్చి ముఖ్యమంత్రి అవ్వడానికి ఎంతో దోహద పడిన వైఎస్సార్ పేరు పెడతారు. విద్యార్థుల కోసం చేసే పని కాబట్టి, 60 శాతం నిధులు కేంద్రం ఇచ్చింది కనుక దేశ ఉద్ధరానికి పాటు పడిన ఎందరో మహానుభావులు ఉన్నారు. వారి పేర్లు పెట్టొచ్చు!! అయినా ప్రజాస్వా మ్యం అని ప్రతీ పంద్రగాష్టుకి నోరు తిప్పలేని, సరిగా పలకలేని తెలుగులో స్పీచులు ఇచ్చేకంటే దానికి మూల మైన "ప్రజల యొక్క, ప్రజల ద్వారా, ప్రజల కోసం" అనే మూల సిద్ధాంతాన్ని పెడచెవిని పెట్టి ప్రజలకి ధన ఆశ చూపించి జనాకర్షణ పథకాలతో అందలాన్ని అధికారాన్ని శాశ్వతం చేసుకోవాలి చూస్తే, ఆ వ్యక్తి లాభ పడినా వ్యవస్థ మొత్తం కుప్పకూలి, మొదటి ఐదు స్థానాల్లో పోటీ పడిన రాష్ట్రం చివరి ఐదు స్థానాలకు పరిమితం అవుతుంది అని నాన్న మొహం చూసి కొడుకుకి మెజారిటీ కట్టబెట్టిన ప్రజలు తెలుసుకునే వరకు...!!

BY
నిర్వాణ వాసుదేవ్
ట్విట్టర్ ఐడి : @nirvaana_7

# జగన్ రెడ్డి దమ్ము ఏంటో.. జనసేన దమ్ము ఏంటో చూపిద్దాం..

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ తరఫున రూ. లక్ష ఆర్థిక సాయం అందచేశారు. తన తండ్రి చనిపోయి రెండేళ్లు గడుస్తున్నా ప్రభుత్వం తరఫున ఒక్కరు కూడా తమ గడప తొక్కలేదని పవన్ కళ్యాణ్ ఎదుట బాధితుని కుమారుడు వాపోయారు. లింగపాలెంకు చెందిన భుక్యా వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి రూ. లక్ష ఆర్థిక సాయం అందచేశారు. తమ కుమారుడు చనిపోయి ఆరు నెలలు గడచిం దని ప్రభుత్వం తరఫున వాలంటీర్ మినహా అదీ పవన్ కళ్యాణ్ వస్తున్నారని తెలిసిన తర్వాత ఫోన్ మాత్రమే చేసిన విషయాన్ని వివరించారు. బలవన్మరణాలకు పాల్పడి జనసేన పార్టీ నుంచి ఆర్థిక సాయం అందుకున్న ప్రతి కౌలు రైతుకు ప్రభుత్వం నుంచి సాయం అందేలా ఒత్తిడి తీసుకురావాలని పార్టీ జిల్లా నాయకులను ఆదేశించారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

**పశ్చిమలో జనసేనానికి అపూర్వ సాగతం**

కౌలు రైతు భరోసా యాత్ర కోసం పశ్చిమ గోదావరి జిల్లాకు వచ్చిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి దారి పొడుగునా పార్టీ శ్రేణులు, ప్రజలు, ఆడపడుచులు అపూర్వ స్వాగతం పలికారు. యాత్ర కోసం కలపర్రు టోల్ గేట్ వద్ద జిల్లాలోకి అడుగు పెట్టిన ఆయనకు వేలాదిగా జనసైనికులు, పార్టీ నాయ కులు ఎదురు వచ్చి ఆహ్వానం పలికారు. క్రేన్లు పెట్టి మరీ భారీ గజమాలలు వేసి పెద్ద



పెట్టున నినాదాలు చేశారు. రైతులకు అండగా జనసేనాని అంటూ రహదారి మొత్తం హోర్డింగులతో నింపేశారు. ఆడపడుచులు హారతులు పట్టగా, వయసు మళ్లిన వృద్దులు పవన్ కళ్యాణ్ కోసం గంటల తరబడి వేచిచూశారు. ఏలూరు బై పాస్ నుంచి చింతలపూడి వరకు పవన్ కళ్యాణ్ పర్యటనకు తరలివచ్చిన ప్రజలు, జనసైనికులతో కిక్కిరిశాయి. రహదారులతో పాటు రోడ్డుకు ఇరు వైపులా ఉన్న ఇళ్లు కూడా జనంతో నిండిపోయాయి. ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ పవన్ కళ్యాణ్ ముందుకు కదిలారు. తూర్పు గోదావరి, విశాఖ, కృష్ణా జిల్లాల జనసేన నేతలు కందుల దుర్గేశ్, సుందరపు విజయ్ కుమార్, మర్రెడ్డి శ్రీనివాస్ మేడా గురుదత్ ప్రసాద్, టి.ఉదయ్ శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పవన్ కళ్యాణ్ చెంతకు సమస్యల చిట్టాలు**

కౌలు రైతు భరోసా యాత్ర కోసం పశ్చిమ గోదావరి జిల్లాకు వచ్చిన పవన్ కళ్యాణ్‌కి దారిపొడుగునా ప్రజలు తమ సమస్యలు చెప్పుకొన్నారు. విద్యుత్ కోతలు, ఛార్జీల మోతలతో పాటు రైతుల సమస్యలు, అస్థవ్యస్థంగా ఉన్న రహదారుల సమస్యలు, కొంత మంది వ్యక్తిగతంగా తమ ఇబ్బందులను కూడా పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. విజయరాయిలో మొక్కజొన్న ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికులు రోడ్డు మీదకు రాగా, వాహనం నుంచి దిగి మరీ వారిని పేరు పేరునా పలకరించారు.

# ఫ్లెక్సీల పేరుతో జనసైనికులను వేధిస్తే ఊరుకునేది లేదు

### గుంటూరు జిల్లా జనసేనపార్టీ గాదె వెంకటేశ్వరరావు

గుంటూరు, (జనస్వరం) : గుంటూరు జిల్లా, అమరావతి మండలం లింగాపురం గ్రామంలో వైసీపీ నాయకులు పోలీసుల సహాయంతో జనసేన ఫ్లెక్సీలు తొలగిస్తుంటే జనసైనికులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో అధికార పార్టీ వాళ్లు పోలీసుల సహాయంతో బెదిరించి ఫ్లెక్సీలను జనసేన పార్టీవి మాత్రమే తొలగించే ప్రయత్నం చేయగా జనసేన పార్టీ కార్యకర్త పెరుమాళ్ళ వీరాంజనేయులు మా పార్టీ ఫ్లెక్సీలను తొలగిస్తున్న సందర్భంలో తీవ్ర మనస్తాపానికి చెంది తన ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకునే ప్రయత్నం చేశారు. పక్కనే ఉన్న జనసైనికులు అతన్ని అమరావతి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకుని గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అమరావతి ప్రభుత్వ హాస్పటల్లో ఉన్న జన సైనికుడు పెరుమాళ్ళ వీరాంజనేయులుని హాస్పటల్ లో కలిసి వారి యోగ క్షేమాలను తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ డాక్టర్ని కలిసి వీరికి మెరుగైన వైద్యం అందించాల్సిగా కోరారు. తర్వాత లింగాపురం గ్రామానికి సందర్శించి అక్కడ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరితో కలిసి నిన్నటి సంగతిని వివరంగా తెలుసుకున్నారు. తర్వాత లింగాపురం సచివాలయం సెక్రటరీతో మాట్లాడి మీరు అధికార పార్టీకి కొమ్ము



కాయకుండా న్యాయపరంగా అందరికీ సముచిత న్యాయం చేయవలసిందిగా కోరారు. ఇదే విషయం మరల రిపీట్ జరిగితే మేము రోడ్లెక్కి నిరసన తెలియజేసి అధికారులను నిలదీస్తామని హెచ్చరించారు. అలాగే లింగపురం గ్రామానికి అండగా ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడపా మాణిక్యాలరావు, రామకృష్ణ, వాకా అఖిల్, శిఖా బాలు, మదులాల్, బిల్లారి సురేష్, రాయి సత్యనారాయన, గోవింద్ గోపీచంద్, పెరుమాళ్ళ ఎరుకలయ్య, పసుపులేటి రాంబాబు, సన్నల గోపాలకృష్ణ, హరి, ప్రసాద్, పెదకూరపాడు మండల అధ్యక్షులు మల్లెల చలపతిరావు, నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## గెడగాం గ్రామంలో పర్యటించిన వజ్రగడ జానీ

**పార్వతీపురం (జనస్వరం) :** పాలకొండ నియోజకవర్గం, వీరగట్టం మండలం, గెడగాం గ్రామంలో జనసేన నాయుకులు వజ్రగడ జానీ గ్రామంలో పర్యటించారు. విద్యార్థులు పరీక్షలకు చదువుకుందాం అంటే అసలు కరెంట్ ఉండటం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామ ప్రజలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ లో కౌలు రైతులు 2000మంది చనిపోతే ప్రభుత్వం ప్రతిపక్షం కనీసం పట్టించుకోకపోతే రెండు చోట్లా ఓడిపోయిన నాయకుడు పవన్ కళ్యాణ్ ఒక్కొక్కరికి లక్ష రూపాయిలు చొప్పున రూ.5కోట్లు ఇవ్వడం జరిగిందని రైతులకు వివరించారు. ఇలాంటి నాయకుడుకు అధికారం ఇవ్వండి ఇంకా ఎంతో గొప్పగా చేసి చూపెడతారని జనసేన జానీ చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## జనసేన పీఏసీ సభ్యులు నాగబాబు సమక్షంలో చేరికలు



**పిఠాపురం (జనస్వరం) :** జనసేన పీఏసీ సభ్యులు నాగేంద్రబాబు రాజమండ్రి పట్టణానికి విచ్చేశారు. పిఠాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి సమక్షంలో పిఠాపురం టౌన్ పట్టణ నాయకులు పుణ్య మంతుల సూర్య నారాయణమూర్తి ఆధ్వర్యంలో పిఠాపురం టౌన్ తెలుగుదేశం పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ కర్ణం చిన్నారావు, వైసీపీ మాజీ కౌన్సిలర్ వేణుం నారాయణ రావు, పి రాయవరం మాదేపల్లి పద్మరాజుకి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాగబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలకోసం, జనసేన సిద్ధాంతాల కోసం పాటు పడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు.

# నారీస్వరం

## జనసేన “రైతు భరోసా యాత్ర”

To the people, Of the people, By the people ఇది ప్రజాస్వామ్య విధానం. ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం ఏదైనా చేయాలి అంటే ప్రజాక్షేత్రంలో ఎన్నికల బరిలో నిల బడి గెలిచి అధికారం చేపడితే ఒక యంత్రాంగం ద్వారా గెలిపించిన ప్రజల కోసం, ప్రజా ధనాన్ని వారి సంక్షేమం కోసం నిర్ణయాలు చేస్తే ఆ ప్రభుత్వం నడుపుతున్న రాజకీయ పార్టీలకు పేరు, ప్రఖ్యాతులు దక్కుతాయి. ఇది సాధారణంగా జరిగే విషయం అందుకు భిన్నంగా ఒక రాజకీయ పార్టీ అదీ ఓటమి వరించిన పార్టీ అధినేత లాభాపేక్షతోనో, అధికార కాంక్షతోనో రాజకీయ ప్రవేశం చేసి ఉంటే అధికారం అందలేదని ప్రజలకు అందనంత దూరంలో ఉండే వాళ్లు. మళ్ళీ ఎన్నికలప్పుడు వచ్చి శుష్క వాగ్దానాలు చేసి డబ్బు ఏరులుగా పారించి గెలుద్దాం అనుకొనేవాళ్లు, ప్రభుత్వ వైఫల్యాలను చూస్తూ కూడా కాంట్రాక్టులు వస్తాయనో, కావలసినవి సాధించుకోవచ్చని పైకి జనం చూడగా విమర్శిస్తూ లోపల స్నేహ హస్తం అందిస్తూ స్వప్రయోజనాల కోసం సాగుతుంటాయి. ఓడిన పార్టీల ప్రస్థానాలు ఒక్క మాటలో చెప్పాలంటే ఏ రాజకీయ పార్టీ చరిత్ర చూసినా ఏమున్నది చెప్పుకొనేంత గర్వకారణం. అక్రమార్జనల పర్వం సర్వం దౌర్జన్యం దోపిడీల మయం తప్ప. కానీ చరిత్రలో ఎవరూ చేసేందుకు సాహసం చేయని విధంగా కొత్త తరం రాజకీయం అని అన్నట్లు గానే ఓ వైపు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే సువర్ణాక్షరాలతో లిఖించ గలిగే సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు జనసేనాని పవన్ కళ్యాణ్.

మార్పు అనేది ఒక్కరితోనే మొదలవుతుంది. ఒక్క అడుగుతోనే ప్రయాణం మొదలు అవుతుందని సంకల్పం పట్టిన సాయుధుడై కదిలాడు. కొత్తతరం రాజకీయ సేద్యం చేస్తున్న కర్షకుడిగా వ్యవసాయం చేస్తూ అప్పుల బారిన పడి ఆర్థిక ఇబ్బందుల వల్ల బలవన్మరణాల బారిన పడిన కౌలు రైతులకు సాయం అందించే ధైర్యం తానే అడుగులు వేసాడు. అలసిన కుటుంబాలకు ఆదరణ అందించే అన్నగా, తన స్వార్జితంతో అండగా నిలవాలని, అలసిన కుటుంబాలకు ఆదరణ అందించే అన్నగా “కౌలు రైతుల భరోసా యాత్ర” మొదలు పెట్టాడు. అధికారం, అడ్డదారుల్లో ఆర్జన, అక్రమాలు, ఆశ్రిత జన పక్షపాతం, అణిచివేతలు పరమావధిగా కొనసాగే రాజకీయ ముఖచిత్రం మార్చేందుకు తన పంథాలో నడక మొదలుపెట్టారు.

వ్యక్తిగా సమాజం పట్ల, రాష్ట్రం పట్ల, దేశం పట్ల అవసరం ఉన్న ప్రతిసారి బాధ్యతగా స్పందించి ఆర్థిక సహాయం కోట్ల రూపాయల తృణ ప్రాయంగా విరాళాలుగా అందించే పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కౌలు రైతుల ఆత్మహత్యల పట్ల మరింత బాధ్యతతో పార్టీ తరుపున సాయం అందించాలని మొదట 5 కోట్ల నిధిని ఏర్పాటు చేశారు.

ఆత్మహత్యలు చేసుకున్న అన్నదాతల కుటుంబాలకు 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించి భరోసా కల్పించాలని అనంతపురం జిల్లా నుండి మొదటి ప్రయత్నంగా 30 కుటుంబాలకు అందించారు. ఇది గెలిచి అధికారం అందుకొని పరిపాలిస్తున్న ప్రభుత్వం చేయాల్సిన పని పాలకుల వైఫల్యం కారణంగా ప్రతి పక్షంగా నిలబడి ప్రశ్నిస్తూనే పార్టీ తరుపున కౌలు రైతుల కుటుంబాల కన్నీరు తుడిచి పార్టీ తరుపున సాయం అందించి మొద్దు నిద్దుర పోతున్న ప్రభుత్వాన్ని మేలుకొల్పారు. కౌలు రైతుల గోస వినిపించని గుడ్డి చెవిటి ప్రభుత్వానికి కనపడేలా వినపడేలా చేసి ప్రభుత్వం తరపున పరిహారం కూడా అందేలా పోరాటం చేస్తున్నారు. మూడు సంవత్సరాల్లో 3 వేల మంది పైగా అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు భరోసా ఇవ్వబోతున్నారు. ఈ నిస్వార్థ ప్రయత్నం ప్రాణాలు కోల్పోయిన కౌలు రైతుల కుటుంబాలకు ఆసరా నింపే భరోసా నింపుతూ విజయవంతం అవ్వాలి. మరణించిన కౌలు రైతుల పట్ల ప్రభుత్వ వైఖరి మారాలి.

ఏది ఏమైనా ఒక్కటి మాత్రం నిజం “జనం కోసమే జనసేన”

– టీం నారీస్వరం

## జిల్లా అధ్యక్షులు రియాజ్ పుట్టినరోజు సందర్భంగా పలు సేవ కార్యక్రమాలు



**దర్శి, (జనస్వరం) :** ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ పుట్టినరోజు సందర్భంగా దర్శి ప్రభుత్వ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి వరికూటి నాగరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి జనసేన పార్టీ నాయకులు షేక్ ఇర్షాద్, ఆకుల జగదీష్, వరికూటి అనిల్, ఓబులాపురం కొండ, ఓబులాపురం సత్య, మారెడ్డి పవన్, నీలిశెట్టి సురేష్, నీలిశెట్టి ప్రభు కుమార్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సహాయం




**దర్శి, (జనస్వరం) :** ప్రకాశం జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి వరికూటి నాగరాజు దర్శి ఝాన్సీ కాలేజీలో టీటీసీ సెకండియర్ చదువుతున్న తల్లిదండ్రి లేని సాయి హారిక అనే విద్యార్థినికి ఈ సంవత్సర కాలేజి ఫీజుకు రూ.10,000 వేల రూపాయలను వరికూటి నాగరాజు రియాజ్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, కొల్లా హనుమంతరావు, దర్శి పట్టణ జనసేన నాయకులు షేక్ ఇర్షాద్, జనసేన పార్టీ ప్రకాశం జిల్లా లీగల్ సెల్ సంయుక్త కార్యదర్శి అడ్వకేట్ ఆకుల జగదీష్ నాయుడు పాల్గొన్నారు.

## పాఠశాల మూసివేత సమంజసం కాదు



**నెల్లూరు, (జనస్వరం) :** కోవూరు మండలం గుమ్మళ్ళదిబ్బ గ్రామంలో 50 ఏళ్ల నుంచి పాఠశాల ఉంది. ఆ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 8వ తరగతి వరకు 420 మంది విద్యార్థులు ఉన్నారు. వైసీపీ ప్రభుత్వం నిర్ణయం ప్రకారం ఇప్పుడు అధికారులు ఈ పాఠశాలను మూసివేస్తాము అని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు వ్యతిరేకిస్తూ మా పాఠశాల మాకు కావాలని నిరసనకు దిగారు. విద్యార్థి తల్లిదండ్రులకు మద్దతుగా జనసేనపార్టీ తరపున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బద్ధిపూడి సుధీర్, కోవూరు మండల అధ్యక్షులు షేక్ అల్తాఫ్, కోవూరు నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు జిల్లా ఐటీ వింగ్ కోఆర్డినేటర్ నక్కల శివకృష్ణ, కోవూరు నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేదల భూమిని కబ్జా చేస్తున్న వైసీపీ నాయకులు

- స్వామీ మీ అధికారం కుష్ఠు వ్యాధి గ్రస్తుల మీదనా?
- ఉప ముఖ్యమంత్రి రోగులను కూడా వదలరని నా కలలో కూడా ఊహించలేదు?
- ఒకటిన్నర సెంటు స్థలాన్ని కూడా వదలరా మీ నాయకుల కోసం
- ఇందుకేనా మీరు ముఖ్యమంత్రి కాళ్ళ మీద పడేది?
- ఛీ ఛీ అని ఛీత్కరించుకుంటున్న ప్రజలు, తగిన బుద్ధి చెబుతాం
- జిడి నెల్లూరు జనసేన ఇంచార్జి డాక్టర్ యుగంధర్ పొన్న



**వెదురుకుప్పం, (జనస్వరం) :** వెదురుకుప్పం మండలం, పచ్చికాపలం గ్రామపంచాయతీ, కొమరగుంట గ్రామ లెక్క దాఖలాలో నివాసముంటున్న మంగమ్మ శివయ్యలకు చెందిన ఒకటిన్నర సెంటు స్థలాన్ని స్థానిక వైసిపి నాయకులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్న విధానాన్ని తప్పుపడుతున్నానని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి వత్తాసు పలుకుతున్న ఉపముఖ్యమంత్రి నారాయణస్వామిని కుష్టు వ్యాధిగ్రస్తులను కూడా వదలరా? మీకున్న విశేషాధికారాలను వ్యాధిగ్రస్తుల మీద ప్రయోగిస్తారా? ఇదేనా మీరు అంబేద్కర్‌కి ఇచ్చే ఘనమైన నివాళి? ఇదేనా మీరు చూం ంచే నిరుపేదల మీద ప్రేమ? ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి రోగులను కూడా వదలరని నా కలలో కూడా ఊహించలేదు. ఒకటిన్నర సెంటు భూమి కూడా వదలరా మీ నాయకుల కోసం? ఇందుకేనా మీరు ముఖ్యమంత్రి కాళ్ళమీద పడేది, ఛీ ఛీ అని ఛీత్కరించుకుంటున్నారు ప్రజలు అని ఎద్దేవా చేశారు. మంగమ్మ శివయ్యలకు న్యాయం చేయకపోతే మీ ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. అధికారులు మీ విధులకు భంగం కలగకుండా, మీ బాధ్యతలను మర్చిపోకుండా నిర్వర్తించి వారికి న్యాయం చేయమని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. వారిని బెదిరించే చోటా నాయకులకు ఒకటే మాట, నిరుపేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఇబ్బంది పెట్టకండి లేదంటే న్యాయ పోరాటం చేస్తా, జనసేన పార్టీ తరపున ఆ కుటుంబానికి అండగా నిలబడతా, ఆమరణ దీక్ష చేస్తా, వారిని ఇబ్బందులకు గురి చేస్తే మీ ఇంటిని కూడా ముట్టడిస్తా, తగిన బుద్ధి చెబుతా, ఖబడ్దార్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటినగరం మండల ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, బాధితులు ఉన్నారు.

## బస్సు ఛార్జీలను తగ్గించాలి

### ఆందోళన చేపట్టిన పార్వతీపురం జనసేనపార్టీ నాయకులు

**పార్వతీపురం, (జనస్వరం) :** ప్రభుత్వం ఇటీవల డీజిల్ సెస్ పేరుతో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని కోరుతూ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జనసైనికులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా జనసేన పార్టీ నాయకులు చందక అనిల్, వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, బోనెల గోవిందమ్మ, పైల లక్ష్మీ, ఆగురు మణి, అంబటి బలరాం నాయుడు, మనేపల్లి ప్రవీణ్, పైల శ్రీను, బోనెల చంటి, ఆగూరు కేశవరావు, చిట్లీ గణేష్



తదితరులు ఆర్టీసీ డిపో వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాదుడే బాదుడు.. జగన్ రెడ్డి బాదుడు.. పెంచిన ఆర్టీసీ చార్జీలు తగ్గించాలి.. అని నినాదాలు చేశారు. తక్షణమే పెంచిన చార్జీలను తగ్గించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాదుడే.. బాదుడు అంటూ శోకాలు తీసేవారని, ఇప్పుడు ఆయన బాదుతున్న ధరల బాదుడు ఏంటని ప్రశ్నించారు. పేదవాడి ప్రయాణ సాధనమైన ఆర్టీసీ చార్జీలు పెంచి వారిపై భారం వేయడం సరికాదన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు పరిస్థితి దారుణమన్నారు. పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, ఏసి బస్సులో 2,5,10 రూపాయల చొప్పున పెంచి ప్రజలపై భారం వేయడం సరికాదన్నారు. ఇప్పటికే నిత్యావసర ధరలు పెరుగుదలతో పాటు కరెంటు, డీజిల్, పెట్రో ధరలు పెంచి ప్రజలను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలు తగ్గించాలని డిపో అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.

## చీపురుపల్లి నియోజకవర్గ జనసైనికుల ఆత్మీయ సమావేశం



**విజయనగరం (జనస్వరం) :** చీపురుపల్లి నియోజకవర్గ జనసైనికులు, జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జనసైనికులకు భరోసా, నియోజకవర్గం లో ప్రతి పల్లెలో తదుపరి కార్యాచరణ వివిధ అంశాలపై చర్చ సమావేశం నిర్వహించారు. జనసైనికులు మాట్లాడుతూ ఇక నుంచి ప్రతి నియోజకవర్గంలో ప్రతి గ్రామ నా జనసేన జెండా ఎగరాలని, అందుకు ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని కోరారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. పవన్ కళ్యాణ్ కౌలు రైతులకు అందిస్తున్న సహాయం గూర్చి, ప్రభుత్వంపై చేస్తున్న పోరాటాల గూర్చి సామాన్య ప్రజలకు వివరించి జనసేనపార్టీ గూర్చి తెలియజేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ 2024 అధికార లక్ష్యంగా జనసేన పార్టీ ముందుకు తీసుకుపోవడంలో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ది వెంకటేష్, బోడసింగి రామ కృష్ణ, శిగా తవీటి నాయుడు, పతివాడ అచ్చం నాయు డు, వినోద్ కుమార్, మణికంత, చిన్న నాయుడు, రామకృష్ణ, యేసు, సూర్యనారాయణ, గణేష్, అప్పల నాయుడు, జగ దీష్, శ్రీను, రమేష్, కనకరాజు, గోపాల్, సూరిబాబు, కృష్ణ, లక్ష్మణ్ జనసైనికులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఛార్జీలు.. బాదుడే బాదుడు

**మదనపల్లి (జనస్వరం) :** చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ చార్జీలు పెంచిన విషయం అందరికీ తెలిసినదేనన్నారు. డీజిల్ రేటు పెరగడంతో ఆర్టీసీ మేడం 20 కోట్లు నష్టాలతో నడుస్తున్న తరుణంలో బస్సు ఛార్జీలు పెంచామని గవర్నమెంట్ చెబుతుందన్నారు. ఈ టైంలో ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారు. ఆర్థికంగా అయితే చాలా బలహీన పడ్డారని తెలిపారు. ఈ గవర్నమెంట్ ఎలాంటి ఉపాధి అవకాశాలను ఆర్థిక వనరులను సమకూర్చి ప్రజల జీవన ప్రమాణం రేటును పెంచకపోగా బాదుడే బాదుడు అని అన్ని విధాలుగా రేట్లు పెంచి భరించండని భారాన్ని ప్రజలపై రుద్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాట ఒక్కటి కూడా ఇప్పుడు అమలు చేయకపోగా రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టేసారని తెలిపారు. ప్రజలు ఈ బాధలను భరించలేక పక్క రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రెస్ మీట్ మాత్రం ప్రతి పక్షాలను వ్యక్తిగత విమర్శలు చేయడానికి మాత్రమే ఉంటాయని తెలిపారు. రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారన్నారు.



## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అక్రమ కట్టడాలపై జనసేనపార్టీ పోరాటం

**శ్రీకాళహస్తి, (జనస్వరం) :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్‌లో అక్రమంగా నిర్మిస్తున్న షాపులను తొలగించాలని నిన్న తిరుపతి కలెక్టర్‌కి జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంఛార్జ్ వినుత కోటా, నాయకులు కలిసి అక్రమ కట్టడాలు తొలగించాలని ఫిర్యాదు చేశారు. అయినా కానీ అక్కడ నిర్మాణం కొనసాగుతున్నందున జనసేన పార్టీ అఖిలపక్ష పార్టీలతో కలిసి శాంతి





యుతంగా నిరసన తెలియజేస్తూ ఉంటే పోలీసులు అక్రమంగా రక్తం వచ్చేటట్లు దాడి చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. పోలీస్ స్టేషన్లో డీఎస్పీ దురుసుగా పరుష పదజా లంతో జనసేన నాయకులను మాట్లాడారు. దానిపై డీఎస్పీ మాపై రక్తం వచ్చేటట్లు కొట్టినందుకు, పరుష పదజాలం తో దూషించినందుకు రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో డిఎస్పీ పై ఫిర్యాదు చేయటానికి జనసేన నాయకులు వెళ్లగా పోలీసులు నిరాకరించారు. చివరికి తిరుపతి ఎస్పీతో వినుతా ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదును వాట్సాప్ ద్వారా పంపించారు. ఎస్పి దానికి స్పందిస్తూ రేపు ఎస్పీ ఆఫీసుకి వచ్చి కలవమని, దురుసుగా ప్రవర్తించిన డీఎస్పీపైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించుకున్నారు.

# వాడవాడలా చలివేంద్రాలు... ప్రజాసేవలో ముందుంటున్న జనసైనికులు

**కేతనకొండ, (జనస్వరం) :** ఇబ్రహీంపట్నం మండల కేతనకొండ గ్రామ జనసేన పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. అలాగే రైతులకు జనసేన పార్టీ అధినాయకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ కౌలు రైతులకు అండగా నిలిచి వారికి ఆర్థిక సహకారం అందించటాన్ని హర్షిస్తూ కేతనకొండ రైతుల ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా జనసేనపార్టీ మైలవరం నియోజకవర్గం ఇంచార్జి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ), జనసేన నాయకులు అంజిబాబు, నాగబాబు, జిల్లా కార్యదర్శి చితల లక్ష్మి, ఇబ్రహీంపట్నం మండల జనసేన పార్టీ అధ్యక్షులు పోలిశెట్టి తేజ, ప్రవీణ్, చిట్టేలు కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సామాజిక స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కేతనకొండ జనసేన పార్టీ నాయకులు కొమ్మూరు హనుమంతరావుకి, కొమ్మూరు వెంకట స్వామికి, అశోక్‌కి, కేతనకొండ రైతులకు, కేతనకొండ జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

## పెందుర్తిలో..

విశాఖపట్నం జిల్లా, పెందుర్తి నియోజకవర్గం, నరవ గ్రామం, 88వ వార్డ్ లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరు మీద నరవ హైస్కూల్ జంక్షన్ వద్ద వీర మహిళ మీనాక్షి చేతుల మీదగా చలివేంద్రం ప్రారంభించారు. జనార్ధన శ్రీకాంత్ వబ్బిన మాట్లాడుతూ ఎండ తీవ్రత రోజు రోజుకి చాలా ఎక్కువ అవుతున్నందున నరవ జనసైనికులు ఆధ్వర్యంలో ఇటువంటి చలివేంద్రం ఏర్పాటు చేయడాన్ని అభినందిస్తున్నానని, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. వీర మహిళ పార్వతి మాట్లాడుతూ మీరందరూ ఇదే విధంగా నిరంతరం పార్టీని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. నాయకులు కంచిపాటి మధు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో జనసేన పార్టీ ఎప్పుడూ ముందుంటుందని అదేవిధంగా నరవ జనసైనికులు కూడా సేవా కార్యక్రమాలు ఏమాత్రం తగ్గకుండా చేస్తున్నారని, అందులో భాగంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకమన్నారు. వీరమహిళ గొన్న రమాదేవి మాట్లాడుతూ ఎండలు తీవ్రత పెరగడం వలన పెందుర్తి నియోజకవర్గంలో జనసందోహం ఉన్న ప్రాంతాల్లో జనసేన పార్టీ చలివేంద్రాలు ఏర్పాటు చేయవలసిన బాధ్యత మనపై ఉందని, ఇటువంటి కార్యక్రమాలకు నన్ను భాగస్వామిని చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, వైకుంఠ రావు, గోవింద్, గోపి, శేఖర్, శ్రీను, బొబ్బరి శీను, తేజ, శ్యామ్, నవీన్, ప్రవీణ్, శివ, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## పిఠాపురంలో..

పిఠాపురంలో స్థానిక మెయిన్ రోడ్ సెంటర్ నందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం జనసేన పార్టీ ఇంఛార్జ్ మాకినీడి శేషు కుమారి, వారి భర్త డాక్టర్ మాకినీడి వీరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండించే వేసవి తాపానికి కాస్త ఉపశమనం కలిగించేలా దాహార్తిని తీర్చేలా చల్లని మజ్జిగను, మంచినీళ్లను అందించే చలివేంద్రన్ని పిఠాపురం జర్నలిస్టులు అందరూ ఐక్యంగా కలిసి ఏర్పాటుచేసి ప్రజలకు, ప్రయాణికులకు మజ్జిగ, మంచి నీళ్లను అందించారు. నిత్యం వార్తలను అందించే పాత్రికేయులు సామాజిక కార్యక్రమాలను చేయడం చాలా ఆదర్శనీయంగా ఉందని, ఈ కార్యక్రమం చాలా మందికి స్ఫూర్తిని అందిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.

## రాప్తాడులో..

చెన్నేకొత్తపల్లి మండలం, బసంపల్లి గ్రామం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో బసంపల్లి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. జనసైనికులు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో ముందుండే పార్టీ జనసేన పార్టీ అని అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లలా డొక్కా సీతమ్మ పేరు మీదుగా చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఎండాకాలం ఎక్కవగా ఎండలు ఉండటంతో సామాన్యుల దాహార్తిని తీర్చాడానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధంలాంటి వారని గ్రామాలలో సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు.

## విజయనగరంలో..

గాజులరేగ 48వ డివిజన్ లో గ్రామదేవత ముత్యాలమ్మ 69వ వార్షికోత్సవం సందర్భంగా జనసేన యువ నాయకుడు, జిల్లా చిరంజీవి యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి చెల్లూరి ముత్యాల నాయుడు సుమారు వెయ్యి మందికి పులిహోర ప్రసాదాన్ని, మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం నియోజకవర్గం ఇంచార్జ్ పాలవలస యశస్వి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సమస్యలు వచ్చినా, సేవ చేయాలన్నా రాష్ట్రంలో జనసైనికులు మాత్రమే ముందుంటారని, మూడేళ్లుగా మహమ్మారీ కరోనా వలన గ్రామదేవత ముత్యాలమ్మ పండుగ గాజులరేగ ప్రజలు చేసుకోలేక పోయారని, ఈ సంవత్సరం కరోనా లేకపోవడంతో ప్రజలంతా సుఖసంతోషాలతో అమ్మవారి పండుగ చేసుకోవడం ఆనందదాయకమన్నారు. మా జనసేన యువనాయకులు ఇటువంటి మంచి తరుణంలో ఈ కార్యక్రమం చేయడం అభిందనీయమని జనసైనికుల సేవలను గూర్చి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన ఝాన్సీ వీరా మహిళ, జనసేన కార్పొరేట్ అభ్యర్థి మాతా గాయిత్రి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు), రౌతు సతీష్, డాక్టర్ మురళి మోహన్, గాజులరేగ జనసేన యువత లెంక నాగార్జున, సీర కుమార్, నడిపిల్లి సత్తిబాబు, గిడుతూరీ సతీష్, గంద్రేటీ శ్యామ్, ఆకిరీ రవి, రాజేంద్ర, ప్రసాద్, జనా, రామకృష్ణ, భాషా, జనసేన నాయకులు, జిల్లాచిరంజీవి యువత నాయకులు కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, లోపింటి కళ్యాణ్, బూర్లి విజయ్, మజ్జి శివశంకర్, ఎర్నాగుల చక్రవర్తి, రవిరాజ్ చౌదరి, తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## విజయవాడ 47వ డివిజన్‌లో..

విజయవాడ 47వ డివిజన్ అధ్యక్షుడు వెంపల్లి గౌరీ శంకర్ ఆధ్వర్యంలో వాహనదారులకు, బాటసారులకు ఆరెంజ్ జ్యూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంపిణీ కార్యక్రమానికి దాతలు సైతం సహకరించడం ఆనందాయకమన్నారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువ అవ్వటంతో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. జనసేన పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని, 2024లో నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ జయకేతనం ఎగురవేసి పవన్‌కల్యాణ్ ముఖ్యమంత్రి అవ్వటం తథ్యమన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలో పవన్ కల్యాణ్ "ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలనివ్వను" అనే మాటకు ప్రభుత్వానికి భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. మంత్రి పదవులు పోవటంతో కొందరు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నరని, అలా చేయటం సమంజసం కాదని తెలిపారు.



విజయనగరంలో..

విజయవాడ 47వ డివిజన్‌లో..





కేతనకొండలో..



పెందుర్తిలో..



పిఠాపురంలో..




రాప్తాడులో..

# ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**నందిగామ, (జనస్వరం) :** కృష్ణా జిల్లా కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామంలో అయిదు రోజుల కిందట పంట దిగుబడి లేక అప్పుల బాధ తాళలేక కౌలురైతు జీనేపల్లి జ్వాలా నరసింహారావు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న కృష్ణా జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు బండిరెడ్డి రామకృష్ణ, ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్ అతని భార్య, పిల్లలను పరామర్శించి వారికి రూ.15000 వేలు జనసేనపార్టీ తరపున తక్షణ సాయం అందించారు. అలాగే వారి కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్యలు చేసుకున్న కౌలురైతుల కుటుంబాలను పరామర్శిస్తూ వారి వారి కుటుంబాలకు లక్ష రూపాయలు చొప్పున అందజేస్తూ వారి పిల్లల భవిష్యత్తుకు పార్టీ నుండి నిధి ఏర్పాటు చేస్తూ ఆదుకుంటున్న జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ రాబోయే ఉమ్మడి కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా నందిగామ నియోజకవర్గంలో కూడా ఈ కుటుంబాన్ని కూడా ఆదుకునే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాబోయే జనసేన పార్టీ ప్రభుత్వంలో కౌలు రైతులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఇప్పటివరకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరు నరసింహారావు కుటుంబం వైపు కన్నెత్తి చూడకపోవడం దారుణమన్నారు. ఇదే నియోజకవర్గంలో కొన్ని రోజుల క్రితం ఒక ఉన్నత సామాజిక వర్గానికి చెందిన కౌలు రైతు చనిపోతే మరునాడే పరామర్శకు వెళ్లిన ఎమ్మెల్యే ఒక బిసి కులానికి చెందిన వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటే అయిదు రోజులైనా పరామర్శించలేదని, ప్రజలందరినీ సమదృష్టితో చూడాలని, అగ్రవర్ణ రైతులను ఒక లాగా వెనుకబడిన తరగతులకు చెందిన రైతులను మరొకలాగా దయచేసి చూడవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా కౌలు రైతులకు నష్ట పరిహారం అందేలా స్థానిక ఎమ్మెల్యే చూడాలని, ఆయన ఎందుకు స్పందించలేదో తెలియలేదని, దీనిపై వెంటనే స్పందించి కౌలు రైతు కుటుంబానికి న్యాయం చేయాలని బండ్రెడ్డి రామకృష్ణ డిమాండ్ చేశారు. అలాగే తుర్లపాడు గ్రామంలో ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న మరొక రైతు మాలగాని జాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్ రూ.5000 వేలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు బండిరెడ్డి రామకృష్ణ, ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్, నియోజకవర్గ నాయకుడు పూజారి రాజేష్, కంచికచర్ల మండల పార్టీ అధ్యక్షుడు నాయిని సతీష్, నందిగామ మండల అధ్యక్షులు కుడుపుగంటి రామారావు, చందర్ల పాడు మండల అధ్యక్షులు వడ్డెల్లి సుధాకర్, వీరులపాడు మండల పార్టీ అధ్యక్షుడు బేతపూడి జయరాజు, నందిగామ పట్టణ పార్టీ అధ్యక్షుడు తాటి శివ కృష్ణ, షేక్ పెద్ద బాజీ, కనపర్తి సాయి, తేజ, సూరా సత్యం, నందిగామ 20వ వార్డు కౌన్సిలర్ తాటి వెంకటకృష్ణ, పొన్నవరం వార్డు మెంబరు పసుపులేటి శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పుట్టా స్వరూప, తోట ఓంకార్, నియోజకవర్గ వీరమహిళా విభాగం నాయకురాలు తోటకూర పద్మావతి ఎం, గోపిశెట్టి నాగలక్ష్మి, చనమాల సౌందర్య, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మజ్జిగ, స్వీట్, పులిహోర పంపిణీ



**అనకాపల్లి, (జనస్వరం) :** ఎస్.రాయవరం మండలం, పెట్టు గొల్లపల్లి గ్రామ దేవత శ్రీ గూడెపు అమ్మ జాతర మహోత్సవం సందర్భంగా పెట్టు గొల్లపల్లి గ్రామంలో జీసీఆర్ ఫౌండేషన్, జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం బుజ్జి పిలుపు మేరకు భక్తులందరికీ మజ్జిక, స్వీట్, పులిహోర, వాటర్ ప్యాకెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఉగ్గిన రాము, కొప్పి శెట్టి శంకర్, రా కోటి మురళి, సర్వసిద్ధి వెంకట్ రాజు, దార్ల బాబురావు, ధూలి రమణ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ జనసైనికున్ని పరామర్శ

### అండగా ఉంటామన్న కలువాయి మండల జనసేన నాయకులు



**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు జిల్లా కలువాయిలోని మండలాధ్యక్షుడు పిరం కొండ మనోహర్ తమ్ముడు ప్రమాదంలో కాలు విరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక జనసేన నాయకులు మనోహర్ నెల్లూరు హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని జిల్లా నాయకులకి తెలియజేశారు. శ్రీపతి రాము వెంటనే స్పందించి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇస్తూ, వారికి అండగా ఉంటామని చెప్పారు. ఏం అవసరం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.

## పెంచిన కరెంటు ఛార్జీలపై నిరసన

**కాకినాడ సిటీ, (జనస్వరం) :** రాష్ట్రంలో పెంచిన కరెంటు చార్జీలు వెంటనే తగ్గించాలని, పవర్ హాలిడే విధించడం వల్ల కార్మికులకు నెలలో కొన్ని రోజులు జీతం రాని పరిస్థితులు ఉంటాయని, ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోలు ధరలు ఇప్పుడు పెరిగిన విద్యుత్ చార్జీలు, పవర్ హాలిడే వల్ల తగ్గుతున్న జీతాలు, ఉద్యోగాలు పోతున్నాయి. ఇలాంటి దిక్కుతోచని పరిస్థితుల్లో కాకినాడ సిటీ 23వ వార్డులో కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులు చేస్తున్న కోవొత్తుల ర్యాలీకి మద్దతుగా కాకినాడ సిటీ ఇంఛార్జ్ ముత్తా శశిధర్ ఆదేశానుసారం వారికి మద్దతుగా కాకినాడ సిటీ అధ్యక్షులు సంగిశెట్టి అశోక్ ఆధ్వర్యంలో 23 వార్డు దారపు శిరీష జగన్నాధపురం మున్సిఫ్ జంక్షన్ దగ్గర నుంచి చిన్న మార్కెట్ రోడ్డు వరకు కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దారపు శిరీష 23వ వార్డు వీర మహిళ, సిటీ నాయకులు ఓలేటి రాము, వానపల్లి హరికృష్ణ, సుమంత్, నందు, జనసేన కాకినాడ సిటీ నియోజకవర్గ స్థాయి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, పాల్గొన్నారు.




## అవినీతి ఆరోపణలు ఎదుర్కుంటున్న వాడికి ఓటు వేసి గెలిపించుకున్నాం : గునుకుల కిషోర్

**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు జిల్లా కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు గునుకుల కిషోర్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏమి ఉపయోగపడని ఒక అజ్ఞాని.. ఒక అహంకారి.. ఒక నోటి దూల, అవినీతి ఆరోపణలు ఎదుర్కుంటున్న వాడికి ఓటు వేసి గెలిపించుకున్నామని ప్రజలు బాధపడుతున్నారన్నారు. అనిల్ కుమార్ నీ ఉచిత సలహాలు నిన్ను పక్కన పెట్టిన మీ పార్టీ నాయకులకు ఇచ్చుకోమన్నారు. అనిల్ కుమార్ అహంకార సభ అట్టర్ ఫ్లాప్‌తో నెల్లూరు లోనే కాదు రాష్ట్రంలో కూడా ఒక ఫూల్ అయ్యారని నెల్లూరులో ప్రజలు భావిస్తున్నారన్నారు. నీ అహంకార సమావేశం పొలిటికల్ కేరీర్ సూసైడ్‌లా ఉంది. అహంకార సభ, నీ సొంత డబ్బా సభ నెల్లూరు సిటీ సెంటర్ లో ఎలా పర్మిషన్ ఇచ్చారని సూటిగా ప్రశ్నించారు. దీని వల్ల ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారు. నీ సొంత డబ్బా ఏదైనా గ్రౌండ్ లో ఏ ఫంక్షన్ హాల్ లో పెట్టుకోవచ్చు కదా అన్నారు. మంత్రిగా ఉనపుడే నువ్వు నెల్లూరు కి చేసింది




ఏమిలేదు గాని మాజీ మంత్రి అయిన తరువాత ఇపుడు చేస్తాను చూడండి, అంటే నమ్మటానికి ప్రజలు ఏం అమాయకులు కాదు. అనిల్ కుమార్ అహంకార, బల ప్రదర్శన సభ కాకాని గోవర్దన్ రెడ్డికి పోటీగా పెట్టి కనీసం ఒక్క మాట కూడా కాకాణిని అనే ధైర్యం లేక పోయిందని ప్రజలందరూ భావిస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు మీద నోరు పారేసుకోవటం అదేదో గొప్పగా భావిస్తున్నావేమో, ప్రజలు నీ మాటలను చీదరిస్తున్నారని తెలుసుకోవాలన్నారు. అనిల్ అహంకార సభ కాకాని విజయోత్సవ సభ రెండూ ప్రజలకు దేనికి ఉపయోగపడని సభలే. ఈ వైసీపీ బాదుడే బాదుడు పాలన లో ప్రజలు పూర్తిగా వ్యతిరేకత ఉందని తెలిపారు. ఈ వ్యతిరేక ఓట్లను చీలనివ్వను అని పవన్ కళ్యాణ్ అన్న ఒక్క మాటకు వైసిపి నాయకులకు ఓడిపో తామనే భయం పట్టుకుంది. ఎలాగైనా ఈ స్ట్రాటజీని అడ్డుకోవాలని అనిల్ ఎదో పెద్ద లాజిక్ అనుకోని జనసేన పార్టీ ఎక్కవ సీట్లలో పోటీ చేయండి లేదా సింగిల్ గా పోటీచేయాలంటే అతితెలివి మాటలు మాట్లాడుతున్నారు. నీ చేత ఉచిత సలహాలు మీ వైసీపీలో నిన్ను దూరంగా పెట్టి, నిన్ను పట్టించుకోని మీ నాయకులకు ఇచ్చుకోమన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు గునుకుల కిషోర్, దుగ్గిసెట్టి సుజయ్ మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షులు సుధీర్ బాధిపూడి, మహిళ రీజనల్ కోఆర్డినేటర్ కోలా విజయలక్ష్మి, కోవూరు నాయకులు శ్రీనివాసులరెడ్డి, నాయకులు గాదం సతీష్, వరకుమార్, భీమా, మస్తాన్, హేమచంద్ర, మహిళా నాయకులు సుకన్య, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సహాయంతో గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీ

### టెక్కలి జనసేనపార్టీ ఇంచార్జ్ కణితి కిరణ్

**టెక్కలి, (జనస్వరం) :** సంతబొమ్మాళి మండలం, మూలపేట గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న గ్రామ సచివాలయంలో ప్రభుత్వ పథకాల జాబితాలు, ఇంటిపన్ను వసూళ్ల రికార్డులు గ్రామ పంచాయతీ గ్రాంట్ రికార్డులు, పంచాయతీ సంబందించి పలు రికార్డులు సమాచార హక్కు చట్టం సహాయంతో టెక్కలి ఇంఛార్జ్ కణితి కిరణ్ తనిఖీ నిర్వహించారు. అలాగే స్థానిక జనసైనికులు ఇచ్చిన సమాచారం మేరకు అర్హులైన కొందరికి ప్రభుత్వ పథకాలైన చేయూత, సామాజిక పింఛన్ల మంజూరు లోపాల పై అడిగి సమస్య పరిష్కారానికి చొరవచూపాలని అధికారులను కోరారు. పాలనలో పారదర్శకత పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అవినీతికి తావు లేకుండా, ప్రతి పేదవాడికి న్యాయం జరిగే విధంగా, గ్రామంలో జరిగే పనులకి సంబందించి నాణ్యత లోపాలు తెలుసుకొనుటకు సమాచార హక్కు చట్టాన్ని ప్రతి పౌరుడు ఉపయోగించుకోవాలంటూ జనసేన పార్టీ టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్ తెలిపారు. అలాగే మూలపేట గ్రామ పంచాయతీలో రికార్డుల పరిశీలనలో



2018-2020 సంవత్సరాలకు గాను ఎటువంటి ఇంటి పన్ను రసీదు పుస్తకాలు, ఛలానాలు లేవని, పంచాయతీకి స్టాక్ రిజిస్టర్ లేదని, పంచాయతీకి జీఎస్టీ నెంబర్ లేదని తమ దృష్టికి వచ్చిందని మరిన్ని వివరాలు కావాలని తెలుపగ పంచాయితీ కార్యదర్శి వారం రోజుల లో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందుకు సహకరించిన పంచాయతీ కార్యదర్శి మార్పు రామానాయుడుకి, అతని సిబ్బందికి టెక్కలి జనసేన పార్టీ తరపున కణితి కిరణ్ కృతజ్ఞతలు తెలియజేసారు. లాయర్ ముడిదాన రాంప్రసాద్, అనపాన జనార్దన్ రెడ్డి, మూలపేట జనసేన నాయకులు భాస్కర్ రెడ్డి, బాలరాజు, గణేష్ పాల్గొన్నారు.

## అక్కిరెడ్డిగూడెం పొరస్ ఫ్యాక్టరీపై ఆర్డీఓకు వినతిపత్రం అందజేత

**నూజీవీడు (జనస్వరం) :** అక్కిరెడ్డిగూడెం పొరస్ ఫ్యాక్టరీ మీద స్థానిక అక్కిరెడ్డిగూడెం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నూజీవీడు ఆర్డీఓకి నియోజకవర్గ జనసేన పార్టీ తరపున వినతిపత్రం అందచేసారు. తదనంతరం మీడియాతో జనసేన నాయకులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు, మహిళల అభిప్రాయమే తమ నిర్ణయమని అలానే యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆర్డీవోకి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కడియం సత్యనారాయణ, బర్మా గోపాలస్వామి కృష్ణ జిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ, మండల అధ్యక్షులు అబ్బూరి రవికిరణ్, యర్రంశెట్టి రాము, అరెల్లి కృష్ణ, నియోజకవర్గ నాయకులు పాశం నాగబాబు, నక్క సత్య, దంతు.రంగ రావు, బజారు శేషు, బజారు శేషు, ఏనుగులు చక్రి, రామిశెట్టి తేజస్విని, నిట్ల ఉమమహేశ్వరి, రైతు నాయకులు రేవినిశెట్టి సత్యనారాయణ, నీలగిరి రమేష్, చేరుకుమల్లి కిషోర్, పండు పాల్గొన్నారు.

## కావలిలో అభివృద్ధి శూన్యం.. వెక్కరిస్తున్న శిలాఫలకాలు : సిద్ధు

**కావలి (జనస్వరం) :** కావలి నియోజకవర్గ నడిబొడ్డున బ్రిడ్జి సెంటర్లో ప్రశ్నించు! పోరాడు!! సాధించు!!! అనే నినాదంతో జనసేన నాయకుడు సిద్దు ఆధ్వర్యంలో "యువతా మేలుకో" కార్యక్రమం నిర్వహించారు. అవినీతిని, అన్యాయాన్ని, అరాచకానికి భయపడే లేదని, పోరాటం చేసి అడ్డుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయన ఆవేశపూరితంగా మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమన్నారు. యువత మేలుకొని ప్రశ్నించకపోతే అరాచకం ప్రభలిపోతుందన్నారు. పట్టణం లో పెద్దపవని ఫ్లై ఓవర్ బ్రిడ్జి, మిని స్టేడియం, రామాయపట్నం పోర్టు, ఎయిర్ పోర్ట్ శిలాఫలకాలు ఈ ప్రభుత్వంలో వెక్కిరిస్తున్నాయన్నారు.




ప్రశ్నించేతత్వాన్ని అలవరచుకున్న తనపై తప్పుడు కేసులు బనాయించి జైలులో 25 రోజులు పాటు మగ్గినట్లు తెలిపారు. భారతదేశంలో ఏ కులమైన, నాయకులైన, అధికారులైన డా. బిఆర్ అంబేద్కర్ వాసిన టువంటి రాజ్యాంగంలో పనిచేస్తారు కానీ మన కావలిలో కొందరి అవినీతి పరుల రాజ్యాంగం నడుస్తుందన్నారు. వచ్చే 2024 ఎన్నికలలో నెల్లూరు జిల్లాలో మొట్టమొదటిగా ఓడిపోయేది కావలి వైసీపీ సీటు అని ఆయన సవాల్ విసిరారు. అవి నీతి అరాచక శక్తులను చరమగీతం పాడాలన్నారు. కావలి నియోజకవర్గ యువతను దృష్టిలో పెట్టుకొని అభి వృద్ధి కోసం ఈ రోజు మీ ముం దుకు వచ్చానన్నారు. పోలీసులని అడ్డం పెట్టుకొని తప్పుడు కేసులు భనాయిస్తున్నారని అధికారం ఎవ్వరికి శాస్వితం కాదన్నారు. ప్రశ్నిస్తే పోయేదేం లేదు యధవ భానిస సంకెళ్లు తప్ప అని నాలాగ ప్రతి ఒక్కరూ కావలి నియోజకవర్గ సమస్యలపై బలంగా ప్రశ్నించి పోరాడదామని పిలుపునిచ్చారు.

## ప్రజల్లో మార్పు తేవడమే ధ్యేయం

**శ్రీకాకుళం (జనస్వరం) :** జనసేన నాయకులు కరిమజ్జీ గ్రామగ్రామాన తిరుగుతూ జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు. ఆయన గెడ్డకంచరాం గ్రామాల్లో పర్యటించారు. సామాన్యులను పలకరించి జనసేన పార్టీ సిద్దాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను గూర్చి చెప్పారు. అలాగే ప్రభుత్వ వ్యతిరేఖ పనులను గూర్చి వివరించారు. పార్టీ మ్యానిఫెస్టో గూర్చి వివరిస్తూ, షణ్ముఖ వ్యూహం గూర్చి తెలిపి ప్రజలలో అవగాహన తెలియజేశారు. జనసేన నాయకులు పొట్నూరు లక్ష్మునాయుడు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## చింతలపల్లిలో శిథిలావస్థకు చేరుకున్న ప్రాథమిక పాఠశాల

### రాజోలు జనసేన వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు

**రాజోలు (జనస్వరం) :** రాజోలు నియోజకవర్గం చింతలపల్లిలో ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకున్నదని రాజోలు వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు అన్నారు. ఆయన మాట్లాడుతూ సుమారు వంద సంవత్సరాల క్రితం నిర్మించడంతో పాఠశాల శిథిలమైనదన్నారు. పాఠశాలలో 96 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. అప్పుడప్పుడు పాఠశాలపై కప్పు పెంకులు ఊడి పడిపోతుండడంతో భయం భయంగా విద్యార్థులు గడుపుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. శిథిలమైన పాఠశాలలోనే క్లాసులు కొనసాగుతున్నాయన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని వాపోయారు. పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు కోరుతున్నారన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని కొత్త భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు.



# "బాదుడే బాదుడు - ఇది జగనన్న బాదుడుకు" నిరసనలు

### అధికారులకు వినతి పత్రం అందజేత



**పిఠాపురం, (జనస్వరం) :** పిఠాపురం టౌన్‌లో.. కొడితే కొట్టాలిరా సిక్స్ కొట్టాలి ఇది చిరంజీవి పాట. బాదితే బాదాలిరా ప్రజల్ని బాదాలి అనేది జగన్ కాన్సెప్ట్. చిరంజీవి సిక్స్ అటుంచితే జగన్న బాదుడి వైపు ఒకలుక్కేస్తే పెంచిన విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించాలని జనసేన పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ మాకినీడి శేషుకుమారి ఆధ్వర్యంలో బుధవారం పిఠాపురం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం దగ్గర నుండి ఉప్పాడ బస్టాండ్ చర్చ్ సెంటర్లలో నిరసనలు తెయజేస్తూ, అగ్రహారం కరెంటు ఆఫీసుకి ర్యాలిగా చేరుకుని, సబ్ స్టేషన్ లో సంబధిత అధికారులకు పెంచిన చార్జీలు తగ్గించాలనే డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాకినీడి శేషుకుమారి మీడియాతో మాట్లాడుతూ ఒక్క చాన్స్ అడిగి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు ఓట్లువేసి 151 సీటులిస్తే ఆ ఒక్క చాన్స్ కు ధరలు పెంచేసి సామాన్య ప్రజలపై బాదుడే బాదుడికి ఉపయోగించుకుంటున్నారని, మూడు సంవత్సరాల పరిపాలనలో మొన్న కరెంటు చార్జీలు, నిన్న ఆర్టీసి బస్ చార్జీలు, రానున్న కాలంలో పెంచేవి దేవుడుకే ఎరుకను, అలాగే 300 యూనిట్లు దాటితే అమ్మఒడి ఉండదని, అమ్మఒడి రెండుసార్లు వేసి మూడోసారి మంగళం పలికే పనిలో పడ్డారన్నారు. సుభిక్షత పాలన నిస్తానని భాకాసూర్యుడిలా ప్రజల్ని భయపెడుతున్నారు. ఇటీవల కాలంలో పంట నష్టం వాటిల్లి రైతులు ఆత్మహత్య చేసుకుంటే కనీసం పరామర్శ కూడా నోచుకోని పాలన జగన్ పాలనన్నారు. సామాన్య ప్రజలపై ఇంత దారుణంగా ధరలు బాదుడుకు విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వం కోరుకుంటున్నారని, అందులో భాగంగానే నాయకులు జనసైనికులు, వీర మహిళలు తమ నాయకుడిని ముఖ్యమంత్రి చేసే విధంగా కష్టపడుతున్నారని రాబోయే ప్రభుత్వం జనసేన పార్టీ అని ప్రజలందరూ కష్టాలకి అండగా జనసేన ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మొగిలి అప్పారావు, చీకట్ల శ్యామ్ కుమార్, మండల అధ్యక్షులు అమరాది వల్లి రామకృష్ణ, పట్టా శివ, పుణ్య మంతుల బాబురావు, గోపు సురేష్, వంకా కొండబాబు, ఎంపీటీసీ అభ్యర్థులు రాసాంశెట్టి కన్యక రావు, కేతినీడి గౌరీ నాగలక్ష్మి, జనసేన నాయకులు, యండ్రపు శ్రీనివాస్, మేళం బాబి, గున్నాబత్తుల రాంబాబు, సి.హెచ్ శిరీష, మానేపల్లి పద్మరాజు, కట్ట బంగార్రాజు, తోట ప్రసాద్, తోట సతీష్, నక్క శ్రీను, మోటూరి మహేష్, దాసం కొండబాబు, దేశిరెడ్డి సతీష్, నాగేశ్వరరావు, సిక్కోలు రాజశేఖర్, మెరుగు ఇజ్రాయిల్, మైనపల్లి రాజు, సురేంద్ర, కొనమంచిలి దుర్గాప్రసాద్, గరగ మూర్తి, వెంకటేష్, కంద సోమరాజు, పసుపులేటి దుర్గాప్రసాద్, మేడిశెట్టి కామేష్, బెజవాడ దొర, గల్లా అంజి, జనసైనికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పర్యటిస్తున్న పిఠాపురం ఇంచార్జ్



**పిఠాపురం (జనస్వరం) :** గోకివాడ గ్రామానికి పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి వెళ్లి అక్కడ ఉన్న గ్రామస్తులను కలిసి పర్యటించారు. ఆమె మాట్లాడుతూ అత్యధికంగా ఆదరించే గోకివాడ గ్రామ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వ ప్రజల మీద భారం మోపి బాదుడే బాదుడు అంటూ కరెంటు బిల్లులు, ఆర్ టి సి రేట్లు పెంచి నిత్యావసర సరుకులు అత్యధికంగా పెంచారన్నారు. ఎన్నడూ లేని విధంగా పెంచి ఇదంతా ప్రజలపై భారం మోపుతున్నారని వచ్చేది మనం ప్రభుత్వమే అని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎప్పుడు ప్రజలకి అండగా ఉంటారన్నారు. అలాగే అధికారం లేకపోయినా ఆయన సొంత కష్టార్జితంతో రూ. 5 కోట్లు విరాళం, ఇప్పటం గ్రామ ప్రజలకు రూ.50 లక్షలు ఇలాగే ఎన్నో ఇచ్చిన ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని చెప్పుకొచ్చారు. అలాగే పంట నష్టం భరించలేక ఆత్మహత్య చేసుకుని చనిపోయిన కౌలు రైతులకు ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు ఇప్పటికే బాధిత కుటుంబానికి అందజేశారని తెలియజేశారు. అలాగే గోకవాడ గ్రామంలో మెగా ఫ్యామిలీ వీర అభిమాని విశ్వనాథం సత్తిబాబు, విశ్వనాథం సుబ్బారావుని మర్యాదపూర్వకంగా కలిశారు.

## మత్స్యకారుల జాబితాను రూపొందించడంలో ప్రభుత్వం విఫలం



**కాకినాడ (జనస్వరం) :** మత్స్యకారులకు మత్స్య శాఖ అమలుచేసే సముద్రం లో చేపల వేట నిషేధం ఈనెల 15వ తేదీనుండీ అమలు లోకి రాగా నేటివరకూ మత్స్యకారుల జాబితాను రూపొందించడంలో జరుగుతున్న తాత్సారంపై కాకి నాడ సిటి జనసేన నగర అధ్యక్షులు సంగిసెట్టి అశోక్ మరియు పార్టీ నగర మత్సకార నాయకులు మద్దు విజయ్ కుమార్ తదితర నాయకులు ఫిషరీస్ కార్యాలయంలో ఏ.డిని కలిసి చర్చించారు. అసలే కరోనా దెబ్బకి ప్రజల జీవితాలు అధోగతి పాలవ్వగా, ముఖ్యంగా చేపల వేటమీదే జీవనాధారంగా బతు కుతున్న మత్స్యకారుల పట్ల ఈ నిర్లక్ష్యం దారుణం అంటూ, నిషేధం మొదలైన ఇన్ని రోజులైనా అర్హుల జాబితా రూపొందించకుండా వుంటే ఇంకెప్పుడు జీవన భృతి అందచేస్తారని ప్రశ్నించారు? సహాయం అందేదాకా పేద మత్స్యకారులు పస్తులు ఉండాలా, ఇదేమి న్యాయం అని ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, దీనిపై సత్వ రం చర్యలు చేపట్టి జీవన భృతి అందచేయకపోతే కాకినాడ సిటి జనసేన పార్టీ పేద మత్సకారులకు న్యాయం జరిగేదాకా ఆందోళనలు చేస్తామని తెలియ చేస్తున్నామన్నారు.

## కొత్తవలస సంత మార్కెట్ అభివృద్ధికి చేయాలి

- అసౌకర్యాల మధ్య వ్యాపారాలు
- నరకయాతన పడుతున్న వ్యాపారులు
- పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం
- జనసేన నాయకులు వబ్బిన సత్యనారాయణ



**కొత్తవలస, (జనస్వరం) :** విశాఖపట్నం జిల్లాలో మంచి వాణిజ్య ప్రాంతంగా గుర్తింపు పొందిన కొత్తవలస సంత మార్కెట్ ను తక్షణమే అభివృద్ధి చేయాలని జనసేన నాయకులు వబ్బిన సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ అసౌకర్యాల మధ్య నలిగిపోతున్న వ్యాపారులకు స్వాంతన చేకూర్చాలి. పరిసర మండలాల్లోని పలు గ్రామాల ప్రజలు ఈ సంత మార్కెట్ పై ఆధారపడి వ్యాపారాలు సాగిస్తున్నారు. ప్రతి మంగళవారం లక్షల్లో వ్యాపారం సాగుతోంది. కూరగాయల నుంచి కోళ్ల వరకు ఎంతోమంది ఈ సంతపై ఆధారపడి బతుకుతున్నారని తెలిపారు. ఎంతో విశిష్టత ఉన్న సంత మార్కెట్‌లో అసౌకర్యాలు రాజ్యమేలుతున్నాయి. కనీస సౌకర్యాలు కూడా కనిపించడం లేదు. బురద, అపరిశుభ్రత మధ్యే వ్యాపారాలు సాగుతున్నాయి. వర్షం పడిందంటే మురుగునీరు ముచ్చెత్తుతోంది. పూర్తిస్థాయిలో షెడ్డులు లేకపోవడంతో ఎండల్లోనే వ్యాపారాలు కొనసాగించాల్సి వస్తోందన్నారు. పారిశుద్ధ్యం కూడా అధ్వాన్నంగా ఉంటోంది. సరుకు నిల్వ చేసుకోవడానికి గోడౌన్లు, రైతులకు విశ్రాంతి కేంద్రాలు కూడా లేవు. మంచినీటి సౌకర్యం కూడా అంతంత మాత్రమేనని వాపోయారు. వెంటనే కొత్తవలస సంత మార్కెట్ అభివృద్ధికి తోడ్పడాలని జనసేనపార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## రాష్ట్రంలో పెంచిన ధరలను తగ్గించాలి

### పెద్దాపురం జనసేనపార్టీ ఆధ్వర్యంలో నిరసన




**పెద్దాపురం, (జనస్వరం) :** వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన విద్యుత్ చార్జీల, ఆర్టీసీ చార్జీల పెంపు పెరిగిన ఇంటి పన్ను, చెత్త పన్ను, గ్యాస్, పెట్రోల్ ధరలపై కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గ జనసేనపార్టీ ఇంఛార్జ్ తుమ్మల రామస్వామి బాబు ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అలాగే జనసేన నాయకులతో కలిసి ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, గ్రామ పట్టణ అధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## తిరుపతి పట్టణ పార్టీ నూతన కార్యవర్గ సమావేశం




**తిరుపతి, (జనస్వరం) :** చిత్తూరు జిల్లా తిరుపతి పట్టణ జనసేనపార్టీ నూతన కార్యవర్గ సమావేశం పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్, నూతన కమిటీ సభ్యులు, రాష్ట్ర జిల్లా ముఖ్య నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొని జనసేన పార్టీ కార్యచరణలపై అవగాహన, పార్టీ బలోపేతానికి ఏ విధమైన ప్రణాళికలను రూపొందించాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు.

## ఎంపీపీ ఉన్నత పాఠశాల మూసివేతకు వ్యతిరేకం

### ఎంఈఓకి వినతిపత్రం అందజేసిన కోవూరు జనసేన నాయకులు



**కోవూరు, (జనస్వరం) :** గుమ్మళ్ళదిబ్బ గ్రామంలో ఉండే ఎంపీపీ ఉన్నత పాఠశాల మూసివేతకు వైసీపీ ప్రభుత్వం నుంచి జరిగే కుట్రకోణాన్ని వ్యతిరేకిస్తూ కోవూరు నియోజకవర్గం జనసేనపార్టీ ఆధ్వర్యంలో కోవూరు ఎంఈఓని కలిసి ఆ పాఠశాలను మూసివేసే విషయమై ఏ ప్రాతిపదికన మూసివేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మూసివేతకు సంభందించి పై అధికారుల నుంచి వచ్చిన ఆర్డరు నకలు కాపీలను ప్రతి పేజిని ధృవీకరించి ఇవ్వవలసిందిగా సమాచార హక్కు చట్టం కింద కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు బద్ధిపూడి సుధీర్, నెల్లూరు జిల్లా ఐటీ వింగ్ కోఆర్డినేటర్ నక్కల శివకృష్ణ, కోవూరు నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, కోవూరు మండల జనసేనపార్టీ అధ్యక్షుడు షేక్ అల్తాఫ్, కోవూరు మండల ఉపాధ్యక్షుడు నరాలసెట్టి మహేష్, కోవూరు మండల జనసేనపార్టీ ప్రధాన కార్యదర్సులు సాయి కృష్ణ, పవన్, ప్రదీప్, సంయుక్త కార్యదర్శి రఘు, జనసైనికులు పాల్గొన్నారు.

## వికుర్తి అంజినేయుల కుటుంబానికి అండగా ఉంటాం

### జనసేన నాయకులు బోనబోయిన, గాదె

**గుంటూరు, (జనస్వరం) :** ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి బలైనా వికుర్తి ఆంజనేయులు కుటుంబాన్ని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, ఉపాధ్యాక్షులు అడపా మాణిక్యాలరావు పరామర్శించారు. ఆంజనేయుల చిత్రాపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని కలెక్టర్, రెవిన్యూ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే తన ప్రాణాలు పోగొట్టుకున్నాడని శ్రీనివాస్ అన్నారు. అధికారులను తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి జనసేనపార్టీ తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు న్యాయం చేయాల్సిన అధికారులు, అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ చివరకు ప్రాణాలు తీసే స్థాయికి దిగజరిపోయారని జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. ఇది ఆత్మహత్య కాదని పూర్తిగా ప్రభుత్వ అధికారుల హత్యేనన్నారు. వికుర్తి ఆంజనేయులు కుటుంబానికి త్వరగా ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఆ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా జనసేన పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, యర్రంశెట్టి వేణు, యర్రంశెట్టి సూర్యనారాయణ, శిఖా బాలు, యుగందర్, గంగరాజు, నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## సమస్య ఎక్కడ ఉంటే - జనసేన అక్కడ ఉంటుంది రాజోలు జనసేన నాయకులు



**రాజోలు, (జనస్వరం) :** చెన్నడం గ్రామంలో వారం రోజుల నుంచి కుళాయిల సమస్య వల్ల ప్రజలకు తాగునీరు లేక అల్లాడిపోతున్నారు. చుట్టుపక్క నీరంతా ఉప్పునీరు ఆపై వేసవికాలం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో అక్కడి జనసేన నాయకులు బడుగు శీనుబాబు ఈ సమస్యను జనసేన రాజోలు మండల అధ్యక్షులు సూరిశెట్టి శ్రీను దృష్టికి తీసుకురావడంతో ఆయన సొంత ఖర్చుతో చెన్నడం గ్రామ ప్రజలకి వాటర్ ట్యాంకర్ పంపించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగినా జనసేన అండగా నిలబడుతుందని తెలియజేయడంతో గ్రామ ప్రజలు పవన్ కళ్యాణ్‌కి జనసేన పార్టీకి, జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చలివేంద్రం ఏర్పాటు



**గుంటూరు, (జనస్వరం) :** గుంటూరు తూర్పు నియోజకవర్గం బొంగరాలబీడు (55 వ వార్డు)లో కొడిదేటి కిషోర్, గొర్రెపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గుంటూరు జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు చేతులమీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. తదనంతరం ప్రజలకు జ్యూస్, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అడపా మణిక్యాలరావు, నారదాసు ప్రసాద్, శిఖా బాలు, కన్నా, నవీన్, సతీష్, మల్లీశ్వరి, ఆసియా, మాధవి, కిట్టు, శశి, సాంసన్, నాని, రవికుమార్, వందనం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**రాజోలు, (జనస్వరం) :** చింతలపల్లి గ్రామంలో మండల ప్రజా పరిషత్ నిధులతో రాజోలు జనసేనపార్టీ వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు మొట్ట మొదటిగా రూ.5 లక్షలు నిధులతో కొత్త రోడ్లుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్టా ప్రసన్న సురేష్, అలాగే జనసేన ఎంపిటిసిలు అడబాల శ్రీనివాసరావు, కుడుపూడి మల్లేశ్వరి, పున్నం నాగ దుర్గ, ఎంపిటిసి మార్లపూడి ప్రసాద్, ఉప సర్పంచ్ బొక్క రామకృష్ణ, వార్డ్ నెంబర్లు, పంచాయతీ సెక్రటరీ ఐ.శుభాకర్, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా అందజేత

**ప్రకాశం, (జనస్వరం) :** కంభం గ్రామం కోనేటి వీధిలో షేక్ కరిమున్ భర్తను కోల్పోవడం కుమారుడు వికలాంగుడు కావడం, కుమార్తె పిట్స్ తో అనారోగ్యంతో వుండడం గురించి తెలుసుకున్న జనసేనపార్టీ నాయకులు జనసేనపార్టీ ఇంచార్జీ బెల్లంకొండ సాయిబాబు ఆదేశాలు మేరకు రంజాన్ తోఫా 25కేజీల బియ్యం, కిరాణా సరుకులు అందజేశారు. జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు, జిల్లా సంయుక్త కార్యదర్శి కాల్వ బాల రంగయ్య, కంభం మండల అధ్యక్షులు తాడిశెట్టి ప్రసాద్, షేక్ హాజ్మతుల్ల, షేక్ శుభాని పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కన్నబాబు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

### జనసేన నాయకులు గంధంశెట్టి దినకర్ బాబు



**రైల్వేకోడూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రెండవ విడత కౌలు రైతుల భరోసాయాత్రపై రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి కన్నబాబు విమర్శలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని రైల్వేకోడూరు జనసేనపార్టీ నాయకులు గంధంశెట్టి దినకర్ బాబు స్పష్టం చేశారు. కౌలు రైతుల అకాల మరణం తీవ్ర బాధాకరమైన విషయమని ఆ రైతు కుటుంబాల తాత్కాలిక సంతోషం కోసం ఒక భరోసా కల్పించే నిమిత్తం జనసేన పార్టీ అధ్యక్షులు పశ్చిమగోదావరి జిల్లాలో ఏప్రిల్ 23వ తేదీన కౌలు రైతు భరోసా యాత్రలు ప్రారంభిస్తున్న సందర్భంగా రైతులు సంతోషంగా ఉన్నారని కన్నబాబు పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులంతా సంతోషంగా ఉన్నప్పుడు ప్రతిపక్షాలు రాజకీయం చేయకూడదు. మేము చేస్తేనే రాజకీయం అనడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు కలిపి ఇచ్చే 30 వేల రూపాయలను, రాష్ట్ర ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో ఇచ్చే 37500 కలిపి చూపించడం హాస్యాస్పదం అన్నారు. మీ ప్రభుత్వ పాలనలో కౌలు రైతులు ఆనందంగా ఉండుంటే మరి మా సొంత నిధులు ఖర్చు చేస్తున్నప్పుడు మీకు ఎందుకు ఇంత బాధ అని విమర్శించారు. రైతులకు న్యాయంగా వైసీపీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కౌలు రైతుల అకాల మరణం వారి కుటుంబానికి తీవ్ర ఆవేదన కలిగించకుండా వారికి రావాల్సిన తక్షణ సహాయాన్ని ప్రభుత్వం అందజేయాలని కోరారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన కుటుంబాలను అండగా జనసైనికులు

**గుడివాడ, (జనస్వరం) :** కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ స్థానిక ధనియాల పేట వార్డులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగి పూర్తిగా ఇల్లు కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న గుడివాడ పట్టణ జనసైనికులు వారిని పరామర్శించి సాయం చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాచర్ల రామ కృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ ధనియాల పేటకు చెందిన రాము ఇల్లు అగ్నికి పూర్తిగా కాలిపోవడంతో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో ప్రాణాలతో బయటపడ్డారని వారిని పరామర్శించి మా వంతు సహాయంగా వారికి మూడు నెలలకు సరిపడే బియ్యం కూరగాయలు నిత్యావసర సరుకులు అందజేసినట్లు తెలియజేశారు. అదే విధంగా ఎన్నో సేవా సంస్థల వారు ఉన్నారని వారు కూడా కుటుంబ సభ్యులు పరిస్థితి చూసి వారినీ ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ అధికారులు హౌసింగ్ లోన్ ఇప్పించి ఇల్లు కట్టించాలని కోరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎక్కడ కష్టం వస్తే అక్కడ జనసైనికులు ఉంటారని తమ వంతు సహాయం చేసుకుంటూ ప్రజల్లో ఉంటారని తెలియజేశారు. అక్కడి స్థానికులు జనసేన సైనికులుని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ కరిం, అయ్యప్ప, జగదీష్, చరణ్, పవన్, రామకృష్ణ, జనసైనికులు పాల్గొన్నారు.



## మైనింగ్ మాఫియా ? కొమ్ము కాస్తున్న ప్రజా ప్రతినిధులు

**అరకు (జనస్వరం) :** జనసేన పార్టీ మండల అధ్యక్షులు సిహెచ్ మురళి. మాట్లాడుతూ, బ్లాస్టింగ్ పర్మిషన్ లేకుండా నిమ్మలపాడు గ్రామంలో ఏపీఎండీసీ వారు ఎలా బ్లాస్టింగ్ చేయుచున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీసా చట్టం ప్రకారంగా 5వ షెడ్యూల్ ప్రాంతంలో గ్రామ సభ నిర్వహించకుండా ఏపీఎండీసీ వారు ఏ విధంగా అనుమతి తీసుకుని ఉన్నారు. దొంగచాటున అనుమతి పొందినట్టు తెలుస్తుందన్నారు. ఇది గిరిజనులకు, గిరిజన చట్టాలకు తుంగలో తొక్కుతుంటే పీసా చట్టం అయినా బలమైన చట్టానికి కాపాడాల్సిన బాధ్యత ఎస్టీ కమిషన్ చైర్మన్, ఎమ్మెల్యే, ఎంపీలు ప్రజల పక్షాన ఉన్నట్టా లేనట్టా లేదా బినామీల పక్షం ఉన్నట్టా అని ప్రశ్నించారు. అసలు గిరిజన ప్రాంతంలో మైనింగ్ గ్రామ సభ తీర్మానం తప్పనిసరి అని తెలిపారు. అది కూడా అఖిలపక్ష రాజకీయ ప్రజా సంఘాల మధ్య అందరి సమక్షంలో పంచాయతీ సెక్రెటరీ, మండల ఎంపిడిఓ వారు అధికారికంగా నోటీసులు ఇచ్చి పిలిపించి గ్రామ సభ నిర్వహించాలన్నారు. ఎస్టీ కమిషన్ అరకు పర్యటనలో మైనింగ్ మీద ఫిర్యాదు చేసినప్పటికీ కనీసం ఎందుకు స్పందించలేదు. అసలు ఎస్టీ కమిషన్ ఎవరి గురించి ప్రజల కోసమా మైనింగ్ మాఫియా కోసం పీసా చట్టం ప్రకారం 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఏపీఎండీసీ ఒక ప్రైవేటు సంస్థే గిరిజన చట్టాలను కాపాడాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. దీనిపై జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల జనసేన నాయకులు గుజ్జల మంగళ కొర్రా ప్రవీణ్, గేమేల సన్యాసి రావు, కొర్రా రమేష్, దండుసేన నవీన్ కుమార్, వీరమహిళలు రత్న ప్రియా, వాణి పాల్గొన్నారు.



## జనసేన ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

**భీమిలి, (జనస్వరం) :** విశాఖపట్నం జిల్లా, భీమిలి నియోజకవర్గంలో వెల్లంకి గ్రామపంచాయతీ, బొడ్డపాలెం గ్రామంలో రాజ్యలక్ష్మి అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో బొడ్డపాలెం జనసైనికులు ఆధ్వర్యంలో, గోవింద్ బాలు సమక్షంలో 400 మంది భక్తులకు అల్పాహారం (ఇడ్లీ, ఉప్మా) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల ప్రారంభించగా ఉత్సవ కమిటీ పెద్దలు, గ్రామ యువకులు, జనసేన పార్టీ మండల నాయకులు నాని, కృష్ణ, ప్రశాంత్, నర్సింగ్, స్థానిక జనసేన నాయకులు పెప్సీ రమణ, కృష్ణ, సర్దార్ రెడ్డి, గబ్బర్ సింగ్, వినోద్ రెడ్డి, శివారెడ్డి, సర్దార్, కళ్యాణ్, ఆకిరా, జానీ, మణికంఠ, శ్రీను, ప్రసాద్ రెడ్డి, సురేష్, బంగారి మొదలగు జనసైనికులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు ఛార్జీలు తగ్గించాలి



గుంతకల్లు, (జనస్వరం) : అనంతపురం జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు టి.సి. వరుణ్ సూచన మేరకు అనంతపురం జిల్లా సంయుక్త కార్యదర్శి అరికేరి జీవన్ కుమార్ నేతృత్వంలో జగనన్న బాదుడే బాదుడు పథకం ద్వారా పెరిగిన ఆర్టీసీ బస్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆరికేరి జీవన్ కుమార్ మాట్లాడుతూ 2019 లో జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తూ కరెంట్ ఛార్జీలు తగ్గిస్తాము, మద్యం దుకాణాలు బంద్ చేస్తాము, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, అక్క ఒక ఛాన్స్, అవ్వ ఒక ఛాన్స్ అని చెప్పి గెలిచి ఈరోజు ఏంచేస్తున్నారు అయ్యా! అంటే.. కరెంట్ ఛార్జీలు బాదుడే బాదుడు.. ఆర్టీసీ చార్జీలు బాదుడే బాదుడు.. ఈ రోజు గుంతకల్లు నుండి గుత్తికి రావాలంటే 80 రూపాయిలు. ఎంత పెరిగింది అయ్యా! అంటే 27 రూపాయలు. 2019లో వారు పాదయాత్ర చేసినారు. ఇపుడు ప్రజలు చేస్తారు. మీరు ఇలా పెంచుకుంటూ పోతే, పేద మధ్య తరగతి ప్రజలు రోడ్డున పడుతారు. మీరు పేద, మధ్య తరగతి కుటుంబాల రక్తాన్ని పిండుతున్నారు. మీరు వెంటనే ఆర్టీసీ బస్సు ఛార్జీలు తగ్గించాలని లేకపోతే ప్రజల తరపున జనసేనపార్టీ రానున్న రోజుల్లో భారీ ఎత్తున ప్రజాఉద్యమం చేస్తుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు జనసేన పార్టీ వీరమహిళ విజయ, అనంతపురం జిల్లా కార్యనిర్వాహణ కమిటి సభ్యులు సొహైల్, క్రిష్ణ, శేఖర్, గుంతకల్లు మండల అధ్యక్షులు పురుషోత్తం, గుంతకల్లు నాయకులు శేఖర్, విరేష్, విజయ్, మారుతి, మహేష్, జీలాన్, రవి, సర్దార్, ఫిరోజ్, పాండు, ధాద్దు, శివ, వంశీ, రాజు కుమార్, గణేష్, హేమంత్, అరవింద్, లడ్డు, రాకేష్, శశాంక్, విజయ్, మణి, రాము, రాజు, శంకరయ్య, రమేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

# జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటనకు ఆటంకాలు కలిగించే ప్రయత్నం

**- ధర్మాజీగూడెం వద్ద రోడ్డును తవ్వేస్తున్న వైనం**

**- అడ్డుకున్న జనసేనపార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్**

**పశ్చిమగోదావరి, (జనస్వరం) :** జనసేన పార్టీ కౌలు రైతు భరోసాయాత్రలో భాగంగా - బలవన్మరణాలకు పాల్పడిన కౌలురైతుల కుటుంబాలను పరామర్శించి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు శనివారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి రానున్న నేపథ్యంలో యాత్రను అడ్డుకునేందుకు, ఆటంకాలు కలిగించేందుకు అధికార పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టింది. చింతలపూడి నియోజకవర్గం, ధర్మాజీగూడెం వద్ద ఆర్ అండ్ బి రహదారిని అడ్డంగా తవ్వించేస్తున్నారు. ఉన్నపళంగా జేసీబీతో రోడ్డుని తవ్విస్తుండడాన్ని చూసి జనం ఆశ్చర్యపోతున్నారు. చింతలపూడిలో పవన్ కళ్యాణ్ పర్యటన ఏర్పాట్లు పరిశీలించేందుకు వెళ్తూ మార్గం మధ్యలో రోడ్డు తవ్వుతున్న దృశ్యాలు చూసిన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మనో హర్, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికల పూడి గోవిందరావులు జేసీబీని అడ్డుకున్నారు. రహ దారి పనుల ముసుగులో పవన్ కళ్యాణ్ యాత్రను అడ్డుకోవాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నది రోగులకా? లేకపోతే రేపిస్టులకా?



**చిత్తూరు, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేదు. మహిళలపై అత్యాచారాలు చేసే మృగాలకి రక్షణ ఎక్కువగా ఉందని అనిత ప్రభుత్వంపై మండిపడ్డారు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మతిస్థిమితం లేని మహిళపై 30 గంటల పాటు ముగ్గురు యువకులు మాన భంగం చేయడం చాలా దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి డబ్బకొట్టుకునే దిశ చట్టం ఆంధ్రలో ఎక్కడ ఉందని మండిపడ్డారు. 3 రోజుల ముందే పోలీ సులుకు పిర్యాదు చేసినా సరైన స్పందన లేదని వాపోయారు. హెూం మంత్రి బాదితురాలిని, ఆమె తల్లి తండ్రులను పరామర్శించి సహాయం అందించడం కాదు! ఇలాంటి సంఘటనలు జరగకుండా బలమైన చట్టాలు తెచ్చి వాటిని అమలు చేయటం చేయాలని అన్నారు. దిశ చట్టం ఆంధ్రలో ఎక్కడ పని చేస్తోంది.. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుందో సమాదానం చెప్పాలని జనసేనపార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కిమ్మి గ్రామంలో పర్యటించిన వజ్రగడ జానీ



**వీరఘట్టం, (జనస్వరం) :** పార్వతీపురం జిల్లా పాలకొండ నియోజకవర్గం వీంఘట్టం మండలం కిమ్మి గ్రామంలో వీరఘట్టం మండల జనసేన నాయకులు వజ్రగడ జానీ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కిమ్మి జనసైనికులుతో కలిసి గ్రామ పరిస్థితిలు ఎలా ఉన్నాయో తెలుసుకోవడం జరిగింది. మరి ముఖ్యంగా కిమ్మి గ్రామంలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చెయ్యక అనేక రోగాలు బారిన పడుతున్నారు అని తెలుసుకోవడం జరిగింది. మరి జగన్ రెడ్డి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అని పేరుకి చెప్పి చెత్త పన్నులు వసూలు చేస్తూ కనీసం శివాలయం ప్రాంగణంలో కూడ పరిశుభ్రత లేదు. మరి తక్షణమే అధికారులు పట్టించు కోవాలి అని కోరుతున్నామన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ రావాలి - పాలన మారాలి అని నినాదాలు చేస్తూ జనసేన బలోపేతంకు అందరూ కష్టపడాలని జనసైనికులకు సూచించారు.

## కోవెలకుంట్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**కోవెలకుంట్ల, (జనస్వరం) :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కోవెలకుంట్లలోని సంత మార్కెట్ లో డొక్కా సీతమ్మ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని జనసేన నాయకులు పత్తి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి సురేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపించినప్పటి నుండి పవన్ కళ్యాణ్ సామాజిక సేవల స్ఫూర్తితో ఇసుక కొరతతో ఇబ్బందులు పడుతున్న భవన నిర్మాణ కార్మికులకు అన్నదానం, చలి కాలంలో చలి తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న పేదలకు దుప్పట్ల పంపిణీ, కరోనా సమయంలో విలేకరులకు, పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ వంటి పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అందులో భాగంగా వేసవి కాలం కావడంతో ఎండల తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం కోసం తమ వంతు సహాయంగా నేడు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. గురప్ప, బోధనం ఓబులేసు, చెన్న కిట్టు,లింగమయ్య, పొట్టిపాడు భాష, సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పత్తి సురేష్ తెలిపారు.

# కొండపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి చేయండి

**మైలవరం ఇంఛార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ)**



**కొండపల్లి, (జనస్వరం) :** కృష్ణా జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి రైల్వే స్టేషన్ లో శాతవాహన స్టాప్ కొరకు అలాగే కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి కొరకు జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంఛార్జ్, రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహనరావు(గాంధీ) ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలసి రైల్వే జీఎం (సౌత్ సెంట్రల్ రైల్వే) అరుణ్ కుమార్ జైన్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అక్కల రామ్మోహనరావు (గాంధీ) మాట్లాడుతూ కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి కొరకు జీఎంని కలిసి వివరించారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే కావాల్సిన చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి, యర్రంశెట్టి నాని, యతిరాజుల ప్రవీణ్, పగిడిపల్లి వెంకట్, రాగాల నాని, యర్రంశెట్టి సాయి, సామల సుజాత, దేవరకొండ చరణ్, సురేష్, చిట్టెలు కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, రమేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంక్షోభానికి వైసిపి అనాలోచిత విధానాలే కారణం

**గుంతకల్లు జనసేన నాయకులు**




**గుంతకల్లు, (జనస్వరం) :** జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు అనంతపురం జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ సూచనలతో, జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ సహకారంతో పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణం అజంతా సర్కిల్, పొట్టిశ్రీరాములు విగ్రహం దగ్గర కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేద మధ్యతరగతి వారిని నడ్డివిరిచే విధంగా విద్యుత్ చార్జీలను ఇష్టానుసారంగా పెంచడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తాం, అల్పాదాయ వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చిన వైసిపి నాయకత్వం ఇవాళ 57 శాతం చార్జీలు పెంచింది ఫ్యాన్లు, రెండు లైట్లు, 15 గంటలు టీవీ చూసిన 150 యూనిట్లు ఖర్చవుతుందని, మరో 50 యూనిట్లు పెద్ద మనసుతో అదనంగా ఇస్తామని ప్రగల్భా లు పలికారు. ఇప్పుడు విద్యుత్ చార్జీలు భారీగా పెంచి ఇళ్ళల్లో ఫ్యాన్ వేసుకోకుండా చేశారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత విధానాలే రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభానికి కారణమని నాయకులు పేర్కొన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి జీవన్, గుంతకల్ మండల అధ్యక్షుడు కురువ పురుషోత్తం, జనసేన పార్టీ సీనియర్ నాయకులు 13 వార్డు ఇంచార్జి బండి శేఖర్, ఎర్రి స్వామి, సుబ్బయ్య, పాండు కుమార్ జిల్లా కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పవర్ శేఖర్, ఎస్ కృష్ణ, సోహెల్ నిస్వార్థ జనసైనికులు వీరేష్, పామయ్య, రమేష్ రాజ్, దాదు, శ్రీనివాసులు, రామకృష్ణ, అల్లు రవి, రవితేజ, ఐటీసీ శేఖర్, అమర్, మంజు, మౌల, సత్తి, అనిల్, వంశీ పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంలో గాయపడ్డ జనసైనికుడిని పరామర్శించిన ఆముదాలవలస జనసేన నాయకులు



**ఆముదాలవలస, (జనస్వరం) :** ఆముదాలవలస నియోజకవర్గం, చిన్నలంకం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త సాయి అనే యువకుడు ఇటివలే పుట్టి పని చేస్తున్నప్పుడు అనుకోకుండా కరెంట్ షాక్ ప్రమాదానికి గురిఅయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న జనసేనపార్టీ జడ్పీటీసీ అభ్యర్థి కొత్తకోట. నాగేంద్ర, ఎంపీటీసీ సిక్కోలు.విక్రమ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి కుటుంబానికి జనసేనపార్టీ తరుపున సాయం చేయడం జరిగింది. అలాగే మీకు, మీ కుటుంబానికి జనసేనపార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సంగం నాయుడు, జైరాం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ చార్జీలు, విద్యుత్ చార్జీల మోత తగ్గించాలి




**కదిరి, (జనస్వరం) :** పేద, మధ్య తరగతి ప్రజల మీద ఆర్టీసీ, విద్యుత్ చార్జీల భారం మోపుతూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని " బాదుడే బాదుడు" అంటూ కదిరి జనసేనపార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో రోడ్లు భవనాలు అతిథి గృహం నుంచీ, ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ఆ తర్వాత డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి రవాణా సాధనం ఆర్టీసీ బస్సు అని, ఇప్పుడు ఆర్టీసీ చార్జీలు పెరగటం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలపై తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఆ రోజు మన ముఖ్యమంత్రి మాది ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని చెప్పి, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసుకుని ఈరోజు డీజల్ రేట్ పెరిగింది అని డీజల్ సెస్ పేరుతో ఆర్టీసి ఛార్జీలు పెంచడం న్యాయమా అని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం డీజిల్ సబ్సిడీని ప్రభుత్వమే భరించి ఆర్టీసి చార్జీలు తగ్గించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని గ్రామ స్థాయిలోకి తీసుకెళతామని తెలియజేశారు. పాదయాత్రలో, ఓదార్పు యాత్రలో అలాగే ఎన్నికల హామీలను తుంగలో తొక్కి ఈ రోజు ఆస్తి పన్ను, చెత్త పన్ను, అలాగే నవరత్నలకు కూడా రకరకాల నిబంధనలు పెట్టి తూట్లు పొడుస్తూ ఎగ్గొట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదంతా మానుకోవాలని లేదంటే ప్రజావ్యతిరేకతను చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి రూరల్ మండల అధ్యక్షులు చిల్లా మహేష్, చలపతి, రవీంద్ర నాయక్, లక్ష్మీ ప్రసన్న, జిల్లా కార్య నిర్వహణా కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల, రమణ, అనుప్రసాద్, కిన్నెర మహేష్, శేఖర్, నాగేంద్ర ప్రసాద్, రామనప్ప, నవీన్, దినేష్, ప్రసాద్, భాస్కర్, గణేశ్, మునెప్ప, నాగరాజు, గోవిందు, ఆంజనేయులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తూ మరణించిన ప్రణయ్ కుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం

**కావలి (జనస్వరం) :** కావలి నియోజకవర్గ జనసేనపార్టీ యువ నాయకుడు ఏకైక ఎంపీటీసీ అభ్యర్థి ప్రణయ్ కుమార్ మరణించిన విషయం అందరికి విదితమే. వాళ్ల కుటుంబానికి జనసేన పార్టీ ప్రమాదపు భీమా ఇంకా అందక పోవడంతో కుటుంబం గడవడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని సిద్ధుకి తెలియజేశారు. ఆయన పిలుపు మేరకు కావలి రూరల్ జనసేన పార్టీ నాయకుడు తిరుపతి స్వామి ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. తొందరగా పార్టీ నుండి ప్రమాదపు భీమా అందేలా కృషి చేసి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలియజేశారు.

# కనకదుర్గమ్మ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించండి




**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో అమ్మవారి ధార్మిక సేవ మండలి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో అమ్మవారి ధార్మిక సేవ మండలి సభ్యులు పవన్ సాయి శర్మ మాట్లాడుతూ జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ సూచన మేరకు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఈవోని కలిసి దుర్గ గుడి వద్ద వ్యాపార ధోరణి తగ్గించి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ గుడి వద్ద సెల్ ఫోన్, లిలగేజ్, చెప్పుల కౌంటర్ లను దేవస్థానం వారు ఉచితంగా నిర్వహించాలని తెలియజేశామని తెలిపారు. అలాగే దర్శనం టికెట్లను 20 రూపాయలు, 50 రూపాయలుగా కూడా మార్పు చేయాలని, సెక్యూరిటీ శానిటేషన్ విభాగాలను పటిష్ట పరచమని అవి నామమాత్రంగా వ్యవహరిస్తున్నారని, ఆ విషయమై ఈఓకి సెక్యూరిటీ ,శానిటేషన్ విభాగాల్లో వర్కర్లు బాధ్యతారహితంగా ఉన్నారని, అందుకు టిటిడి తరహాలో స్పెషల్ సెక్యూరిటీ నీ నియమిస్తే తప్ప సరైన ఈ విధంగా నిర్వహించలేమని తేల్చేశారని, ఆ విషయమై దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ని కలిసి ఈ విషయమై చర్చించాలని కూడా నిర్ణయించుకునమని, దుర్గగుడిలో అమ్మవారి వెండి సింహాలు దొంగిలించబడిన ఏమీ చేయలేని చేతగాని అదే సెక్యూరిటీ ఏజెన్సీని కంటిన్యూ చేయడంలో పాలక మండలి వారి ఆంతర్యము ఏమిటో సమాధానం చెప్పాలని, భద్రత కల్పించలేని పనికిరాని ఏజెన్సీని వెంటనే రద్దు చేసి టి టి డి తరహాలో శాశ్వతంగా ఓ అధికారి పర్యవేక్షణలో పటిష్టమైన సెక్యూరిటీని ,శానిటేషన్ విభాగాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, అనంతరం మరొక సభ్యులు కరిమికొండ శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం మన రాష్ట్రంలో హిందూ దేవాలయాల పైన జరుగుతున్న దాడులు హిందూమత విధ్వంసానికి కారణమని, ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు వల్లనా గత వారం దర్శనం కోసం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటకు బాధ్యతగా వ్యవహరించాల్సిన అధికారులు భక్తుల పట్ల అమర్యాదగా ప్రవర్తించడం, తిరిగి భక్తులకు సహనం లేదని నిందించడం, అధికారుల దురహంకారానికి తార్కాణంమాని, దర్శనం టికెట్ల లో 3 వంతులు సర్వదర్శనం కేటాయించాలని, ఒక వంతు టిక్కెట్ దర్శనం చేయించాలని, కానీ మన తిరుపతిలో మూడు వంతులు టిక్కెట్లు దర్శనం ఒక వంతు మాత్రమే సర్వదర్శనం కేటాయిస్తున్నారని, అందుకే ఇలాంటి తొక్కిసలాటలకి కారణమని, అసలు టికెట్లను కూడా కరెంట్ బుకింగ్‌లో మాత్రమే ఇవ్వాలని, ప్రస్తుత అధికారులు వారి అతి జాగ్రత్తతో నెలల ముందే టిక్కెట్లను ఆన్లైన్లో అమ్మటం వల్ల సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం కరువైనన్ని ఈ ఖరీదైన దర్శనం సామాన్య భక్తులకు ధూరమయ్యే పరిస్థితి ఉందఅని, ప్రభుత్వం నుండి డిప్యూటేషన్ మీద వచ్చిన అధికారులు ఏళ్ల తరబడి టిటిడి ఉండి పోవడం టిటిడి నిధులను అనుభవిస్తూ ఇలాంటి విపరీత పోకడలకు కారణమవుతున్నారని, డిప్యూటేషన్ మీద వచ్చిన అధికారులను వెంటనే వారి మాతృ సంస్థలకు పంపించాలని, అడిషనల్ ఈవో ధర్మారెడ్డి టిటిడిలో ఉంటూ టిటిడి అభివృద్ధికి గాని, భక్తుల సౌకర్యార్థం గాని, కాకుండా ప్రభుత్వానికి అనుకూలంగా సొంత నిర్ణయాలు తీసుకుంటూ వ్యవహరిస్తున్నారని. అలాగే ఈవో జోహార్ రెడ్డి స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఏపీ ప్రభుత్వానికి ట్రాన్స్ఫరై కూడా ప్రభుత్వంలోనూ, టిటిడి లోనూ రెండు పడవల మీద కాలు వేసి ప్రభుత్వానికి కీలుబొమ్మ తయారయ్యారని. ఈ విధంగా ముఖ్యమైన అధికారుల పర్యవేక్షణ లోపం చాలా ఉందని, ఏ ప్రణాళిక అయినా కార్యక్రమమైనా ప్రభుత్వ ప్రచారం గా మలుచుకుంటూ నిరంకుశంగా వ్యవహరిస్తూ హిందూ ధర్మాన్ని సాంప్రదాయాలను మంట కలుపుతున్నారని, ఏ కార్యక్రమమైనా నామ మాత్రపు కార్యక్రమాలుగా జరుగుతున్నాయని, హిందూ ధర్మ వ్యాప్తికి ఉపయోగపడే మన గుడి, రథయాత్ర ,సనాతన ధార్మిక విజ్ఞాన పరీక్షలు, యాత్రలు తీసివేశారని. టీటీడీ లో ఉన్న అన్ని ధార్మిక విభాగాలు కి ప్రత్యేక అధికారులను నియమించి వారి పర్యవేక్షణలో ప్రతి కార్యక్రమం కూడా హిందూ మతం ప్రచారానికి ఉపయోగపడే విధంగా చేయాలని ప్రతి కార్యక్రమానికి నిధులు లేవు అంటున్నారని,టిటిడి నుండి ఏపీ ప్రభుత్వానికి ఎంత నిధుల మళ్లిస్తున్నారో శ్వేత పత్రాలు రిలీజ్ చేయలని. నిధులు లేవంటూ నే సమరస్తా సేవా ఫౌండేషన్ కు 500 దేవాలయాల నిర్మాణం అప్పగించడం అంటే నిధులు పక్కదారి మళ్లించడం కాదాఅని... టిటిడి లో 70 వేల పైచిలుకు ఉద్యోగులున్నారని, అంత మంది ఉద్యోగులతో మీరు స్వయంగా నిర్మాణంచేయలేరా? అని..... ఇది మీ చేతగానితనం కాదా అని, అది గాక ఆర్థిక నేర చరిత్ర కలిగిన వారిని బోర్డులో మెంబర్లుగా వేశారని. అంటే టిటిడి నిధులను స్వాహా చేసే ప్రయత్నం కాదా...? దాని వీటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అమ్మవారి ధార్మిక సేవ మండలి సభ్యులు బుద్ధాన ప్రసాద్ సభ్యులు ,భాస్కర్ శర్మ , పుల్లారావు, శిరీష ,రమాదేవి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్

**విజయవాడ, (జనస్వరం) :** పాత ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాచారనికి గురైన యువతిని, వారి కుటుంబ సభ్యులను జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ బాధిత యువతి కుటుంబం పట్ల ప్రభుత్వం కనీస మానవత్వం చూపించలేకపోయిందని, 50 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తే కంటితుడుపు చర్యగా కేవలం పది లక్షల రూపాయల చెక్కు అందజేసి ప్రభుత్వం జారుకుందని, సీఎం కనీసం ఈ ఘటనపై సక్రమంగా స్పందించ లేకపోయారని, మహిళల రక్షణ, సమస్యలపై జగన్ ప్రభుత్వం ఉన్నా చిత్తశుద్ధి ఎంటో మరొకసారి రుజువైందని, అదేవిధంగా ఈ సంఘటన కొత్త ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగితే ఇంతవరకు అక్కడ అధికారులపై చర్యలు తీసుకోలేదని, సెక్యూరిటీ సంస్థపై కూడా చర్యలు తీసుకోలేక పోయారని, నిజంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బాధిత కుటుంబానికి యాభై లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించడంతో పాటు ఆమె తల్లికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముగ్గురు నిందితులకు కఠిన శిక్షలు విధించాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ మహిళలపై దురాగతాలు జరిగిన తర్వాత పరామర్శించడానికి మాత్రమే పరిమితమయ్యారని, ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని,విజయవాడ నగరంలో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తూర్పు ఇన్చార్జి దేవినేని అవినాష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి 36 గంటల సమయం కావాలా, కనీసం బాధిత కుటుంబాన్ని పరామర్శించి



తిరిక లేని ఇటువంటి పనికిమాలిన ప్రజాప్రతినిధులను, వైఎస్ఆర్సిపి నాయకుల నిజస్వరూపాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. పాత ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన వారిలో సెంట్రల్ నియోజకవర్గ నాయకులు బొలిశెట్టి. వంశీకృష్ణ, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి సంజీవరావు, విజయవాడ నగర ఉపాధ్యక్షులు సోమనాథమ్,60 డివిజన్ అధ్యక్షులు కుప్పల. శ్రీనివాస్,ముద్దన.స్టాలిన్ శంకర్,రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గుర్రై మరణించిన కుటుంబాలను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి

**ఆలూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జి తెర్నేకల్లు వెంకప్ప మాట్లాడుతూ హొళగుంద మండలం వందవాగిలి గ్రామంలో ఈ నెల 21 వ తేదీన గ్రామానికి చెందిన చంద్ర(30), తాయన్న (20) పిడుగుపాటుకు గుర్రై మరణించడం చాల బాధాకరం. మృతుల కుటుంబాలకు పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం క్రింద 10 లక్షలు ఆర్థిక సహాయం అందించాలి. మరణించిన కుటుంబాలకు బీమా లేనిచో APSDMA (ANDHRA PRADESH STATE DISASTER MANAGEMENT AUTHORITY) ద్వారా తక్షణమే చొరవ తీసుకొని కుటుంబాలకు అండగా నిలబడాలని జనసేనపార్టీ తరుపున డిమాండ్ చేశారు. అలాగే పిడుగుపాటుకు గురికాకుండా గ్రామాల్లోని ప్రజలకు ప్రభుత్వం అవగాహన కల్పించాలని తెలిపారు. పిడుగుపాటుకు గుర్రై మరణించిన కుటుంబాలను త్వరలోనే జనసేన పార్టీ తరుపున పరామర్శిస్తామని తెలిపారు.

## ఇఫ్తార్ విందు

**విజయవాడ, (జనస్వరం) :** మంగళవారం మసీద్-ఏ-రజా స్ట్రీట్ లో జనసేనా పార్టీ విజయవాడ నగర అధికార ప్రతినిది, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయసుద్దిన్..(ఐజా) ఆధ్వర్యంలో 4000మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజక వర్గానికి చెందిన 30 మసీదుల నుంచి ప్రజలు ముస్లిం పెద్దలు హాజరయ్యారు. విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా నగర అధికార ప్రతినిధి షైక్.గయసుద్దీన్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకు వాడుకొని వారి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ని పూర్తిగా విస్మరించారని, ఎన్నికల్లోనే మైనార్టీలు గుర్తుంటారు కానీ ఎన్నికల తర్వాత వారిని పూర్తిగా మరచి పోతారని, రాబోయే ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలు మహేష్‌కి అండగా నిలబడాలని తద్వారా నియోజకవర్గ అభివృద్ధి తో పాటు ముస్లిం మైనార్టీల అభివృద్ధి సంక్షేమం వేగవంతమవుతుందని ఆకాంక్షిస్తున్నానని తెలియజేశారు. నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం విజయవాడ నగరంలోని మరి ఏ ఇతర పార్టీ ఏర్పాటు చేయని విధంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారని, ఈ విందులో మటన్ బిర్యానీ, రుమాల్ రోటీ, చికెన్ కర్రీ, ప్రాన్స్ కర్రీ పెట్టడం మామూలు విషయం కాదన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ ముస్లిం మైనార్టీల ద్రోహం చేశారని ఇంతవరకు ఈ మూడేళ్లలో పంజా సెంటర్ లో ముసాఫిర్ ఖానా ప్రారంభించ లేక పోయారని, ఉర్దూ కళాశాలను గాలికి వదిలేశారని, హజ్ హౌస్ నిర్మాణం ఇక్కడి నుండి తరలిపోయిన మౌనంగా ఉండి ముస్లిం ద్రోహం చేశారని, వెల్లంపల్లి శ్రీనివాస్ మిత్రులు స్థలాలను కబ్జా చేసిన కనీసం వారిపై చర్యలు తీసుకోలేదని, రంజాన్ లోపు ముసాఫిర్ ఖానాల కనుక ప్రారంభించక పోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డివిజన్ అధ్యక్షులు మల్లెపు విజయలక్ష్మి, తమ్మిన లీలా కరుణాకర్, ఏలూరు సాయి శరత్ ,కూరాకుల సురేష్, నల్లబెల్లి కనకారావు, సిగ్నసంశెట్టి రాము, నగర అధికార ప్రతినిధి సయ్యద్ నజీవ్ ,జనసేన నాయకులు స్టాలిన్ భావి శెట్టి శ్రీను, మూర్తి, నూకరాజు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధితో బాధపడుతున్న అప్పారావుకు ఆర్థిక సాయం

**భీమిలి (జనస్వరం) :** నియోజకవర్గంలోని ఈతపేట గ్రామంలో టీబీ వ్యాధితో బాధపడుతున్న బత్తిన అప్పారావుకు ఆ గ్రామ జనసేన నాయకుల సహకారంతో రూ.10,000 ఆర్థిక సహాయం, బియ్యం పాకెట్ జనసేన పార్టీ తరపున గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమం భీమిలి ఇంచార్జ్ సందీప్ పంచకర్ల చేతుల మీదుగా సహాయం అందించారు. సందీప్ పంచకర్ల మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేనపార్టీ అండగా ఉంటుందని, జనసైనికులు తోడ్పాటు అందిస్తారన్నారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. జనసైనికులను ఉద్దేశించి మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. జనసైనికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడు లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలి

### అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి

**అనంతపురం, (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం ఆత్మహత్య చేసుకున్న ప్రతి కౌలు రైతు కుటుంబానికి ఏడు లక్షల రూపాయలు ఇచ్చామని తమ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తోంది. అనంతపురం జిల్లా పూలకుంట, మనీలా గ్రామాలకు పోయి క్షేత్రస్థాయిలో 4 కుటుంబాల్ని విచారించగా ఈ నెల 12న జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన రైతు భరోసా యాత్ర పర్యటనకు వచ్చిన రోజు రెండు కుటుంబాలకు మాత్రమే హడావుడిగా ఏడు లక్షల రూపాయలు వారి ఖాతాలో జమ చేశారు. మన్నీల గ్రామానికి చెందిన ఆదినారాయణ కుటుంబానికి, కేశవాచారి కుటుంబానికి కేవలం రైతు బీమా సొమ్మును పవన్ కళ్యాణ్ పర్యటనకు వచ్చిన రోజు హడావుడిగా లక్ష రూపాయలు మాత్రమే వారి అకౌంట్లోకి జమ చేశారు. మిగిలిన 6 లక్షల రూపాయలు నేటి వరకు ఇవ్వలేదు. జనసేన రైతు భరోసా యాత్ర ఈ నెల 12న పవన్ కళ్యాణ్ అనంతపురం జిల్లాకు విచ్చేసి ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు జీవితం మీద



భరోసా కల్పించి, ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు తన వంతు సాయంగా అందించారు. దేశంలో ఇతర ఏ రాజకీయ పార్టీ కూడా చేయలేని గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కి రాష్ట్రవ్యాప్తంగానే కాక, దేశవ్యాప్తంగా విపరీతమైన ఆదరణ పెరుగుతున్న తరుణంలో ఇది చూచి ఓర్వలేక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు పవన్ కళ్యాణ్‌ని వ్యక్తిగతంగా దూషిస్తూ, ప్రజల దృష్టి మళ్లించే విధంగా వారి సంబంధించిన సాక్షి మీడియా ద్వారా, సోషల్ మీడియ పేటిఎం సభ్యుల ద్వారా తప్పుడు కథనాలు, కట్ అండ్ పేస్ట్ ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆత్మహత్య చేసుకున్న ప్రతి కౌలు రైతు కుటుంబానికి తక్షణమే ఏడు లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని జనసేన తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు..

# తెర చాటున మానవత్వాన్ని చాటుతున్న గౌండర్ రమ్య

కలలు అందరూ కంటారు... కానీ, ఆ కలల కోసం నిత్యం శ్రమించేది కొందరే ఉంటారు. తమ కలల స్వాప్నికను సొంతం చేసుకునే క్రమంలో సమాజానికి తమ వంతుగా బాధ్యతగా సేవ, ఉన్నంతలో ఇతరులకు సహాయంగా నిలుస్తూ, అందరికి ఆదర్శంగా నిలుస్తూ తాము మాత్రం తెర వెనుక మౌనంగా ఉండిపోతుంటారు. అలాంటి కోవకు చెందినవారే గౌండర్ రమ్య మురుగేష్.

రమ్య పుట్టింది ,పెరిగింది మాత్రం ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లా కుప్పంలో. తల్లి మంజుల, తండ్రి మురుగేశ్ తమిళం అయినా తెలుగు ప్రాంతం మీద మమకారం ఎక్కువ. తాతయ్య వాళ్ళు కుప్పంలో స్థిరపడ్డారు. ఇక రమ్య కూడా తన బాల్యాన్ని, చదువును కుప్పంలోనే పూర్తి చేసుకుంది. తాను పుట్టింది మధ్యతరగతి కుటుంబ నేపథ్యం అయినా సమాజానికి సేవ చేయాలి, తాను కలలు కన్న ఫిల్మ్ డైరెక్టర్ అవ్వాలని నిత్యం పరితపించేది. చిన్నప్పటి నుంచే చందమామ కథలు, హిస్టారికల్ కథలు చదవడం అలవాటు చేసుకుంది. చిన్నతనం నుండే కవితలు రాయడం, వినిపించడం చేసేది. అలా స్వతహాగా తమ చుట్టూ ఉన్న స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆ కవితల్ని మెచ్చుకునేవారు. తను రాసే కథలతో ఇతరుల్ని ఆకట్టుకునేలా మెప్పించేది. అలా సినిమా డైరెక్టర్ కావాలన్న తపన మరింత తనలో పెరిగింది. 4 భాషలలలో అనర్గళంగా మాట్లాడడం, రాయడం వచ్చు. Lyricist, గిటార్ కూడా అద్భుతంగా వాయిస్తారు. జంతువుల వాయిస్ ను మిమిక్రీ చేయగలుగుతారు. ఇలా అన్నీ రకాల కళాపోషణలను కలగూరగంపలా తనలో నిక్షిప్తం చేసుకున్నారు. కార్పోరేట్ ఉద్యోగం చేస్తూ 70 వేల రూపాయలు సంపాదిస్తూ, 5 వేల రూపాయల జీతం తీసుకునే అసిస్టెంట్ డైరెక్టర్ గా ఎందుకు వెళ్లాల్సి వచ్చింది ? కరోనా విపత్కర సమయంలో సమాజ సేవ చేస్తూ ప్రజల మన్నలను ఏ విధంగా పొందారో తెలుసుకుందాం.

**చదువు & ఉద్యోగం :**

చిన్నతనం నుండే చదువు మీద ఆసక్తి ఎక్కువగా ఉండేది. కుప్పం ద్రవిడియన్ యూనివర్సిటీలో BBM, బెంగళూరులో జైన్ కాలేజ్ లో MBA పూర్తి చేసుకున్నారు. కంప్యూటర్ కోర్సు HDCA, SAP Course చేసుకొని ఒక సంవత్సరం Genesys private limited company లో ఉద్యోగం చేసి, ఆ తర్వాత 2 సంవత్సరాలు Wipro కంపెనీలో టీమ్ లీడర్ గా పని చేస్తూ నెలకు బాగానే సంపాదించేవారు. అయినా ఏదో వెలితిగా అనిపించేది. తాను కలలు కన్న ఫిల్మ్ డైరెక్టర్ కావాలన్నది తన లక్ష్యం. ఆ దిశగా అనిత గారి సపోర్టతో అసిస్టెంట్ డైరెక్టర్ గా కెరీర్ మొదలు పెట్టారు . ఈ క్రమంలోనే యూట్యూబ్ కు షార్ట్ స్టోరీస్, షార్ట్ ఫిల్మ్స్ కు కథలు అందించడం, రాప్ సాంగ్స్ రాయడం చేస్తూ ఉండేది. చిన్నతనం నుండే కవితలు రాయడం, షార్ట్ స్టోరీస్ రాయడం వలన ఒక 500 కవితల్ని ఒక " సామెతలు – 2021 " పుస్తకంగా తీసుకొచ్చారు. ఈ పుస్తకం చాలా మందిని మెప్పించింది. తన కలను నిజం చేసుకోవడానికి పూలపాన్పు లాంటి తన ఉద్యోగాన్ని వదిలి, కష్టాల కడలిగా అడుగు వేసింది చిత్ర పరిశ్రమలోకి.



**చిత్ర పరిశ్రమ :**

ఉద్యోగం వదిలేసి, చిత్ర పరిశ్రమలోకి అడుగు పెడుతానంటే తన చుట్టూ ఉన్న స్నేహితులు, బంధువులు ఎవరూ అంగీకరించరు. అందునా అమ్మాయి అంటే అసలు ఎవరూ ఒప్పుకోరు. ఇలాంటి సందర్భాలే రమ్యకు ఎదురయ్యాయి. అయినా తాను ఎక్కడా వెనుకడుగు వేయలేదు. బంధువుల నుంచి, స్నేహితుల నుంచి గౌండర్ రమ్య అవమానాలు, ఈసడింపులు భరించారు. కానీ రమ్య వాళ్ళ అమ్మ మాత్రం తనను ప్రోత్సహించింది, భరోసా ఇచ్చింది, ధైర్యాన్ని ఇచ్చింది. వాళ్ళ అమ్మ ఇచ్చిన ఆత్మ విశ్వాసంతో అడుగులు ముందుకేసింది. చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టగానే పూలపాన్పు పరచి ఉండదు. తనకు తెలుసు కష్టాలు ఉంటాయని, వాటిని స్థైర్యంతో ఎదుర్కొని తన లక్ష్యాన్ని దరి చేరాలన్న ఆత్మవిశ్వాసంతో 5 వేల రూపాయలతో అసిస్టెంట్ డైరెక్టర్ గా చేరింది. తన మాటలతో, వ్యాక్చాతుర్యంతో, కథలు చెప్పే విధానం, అన్నింటికీ మించి తన నిజాయితీతో అందర్నీ అనతి కాలంలోనే అందర్నీ ఆకట్టుకుంది. చిన్న వయసులోనే కథలు చెప్పే విధానాన్ని చూసి తనకు మరిన్ని అవకాశాలు ఇచ్చారు. అలా 3 సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేసి, ప్రస్తుతం తానే స్వంతంగా ఒక సినిమాకు డైరెక్టర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అనిత గారు వెన్ను తట్టి ప్రోత్సహించడం వల్ల ఈరోజు చిత్రపరిశ్రమలో కొంత మేర నిలదొక్కుకున్నాని చెప్పారు. అమ్మ రోల్ మోడల్ అని చెప్తూ ఉంటారు. తనకు వెట్రిమరన్, బాల, రాజమౌళి, సుకుమార్, ప్రశాంత్ నీల్ డైరెక్షన్స్ అంటే ఇష్టమని చెప్పారు. చిత్ర పరిశ్రమకి వచ్చిన తొలినాళ్ళ నుండి తనకి మెళుకువలు, సలహాలు, సూచనలు ద్వరకిరాగవ గారు అందించేవారని, అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించారని చెప్పారు.

**సేవా కార్యక్రమాలు :**

నాణేనికి రెండు వైపులా ఉన్నట్లు, రమ్య కూడా ఒకవైపు సినిమా మేకింగ్ పనులు చేస్తూనే, మరో వైపు సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు. కరోనా విపత్కర సమయంలో ప్రపంచం అంతా నిశ్శబ్దత వహించినా, తాను మాత్రం బయటకు వచ్చి కరోనా బాధితులకు సేవలు అందించింది. కరోనాతో మరణించిన కొందరి అభాగ్యులను కన్న వారే పట్టించుకోని తరుణంలో రమ్య గారే ముందుకు వచ్చి దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించారు. ఆ కరోనా సమయంలో తన వంతుగా ప్లాస్మా కూడా డొనేట్ చేశారు. ఇప్పటిదాకా 15 సార్లు రక్తదానం చేశారు. కరోనా బాధితులకి తమ ఇంటి వద్దకే వెళ్ళి నాణ్యమైన ఆహారాన్ని అందించారు. కరోనా పేషంట్లను తన స్వంత వెహికల్ తో ఆసుపత్రికి తీసుకెళ్ళడం, ఇంటి వద్దకు డ్రాప్ చేయడం తన టీం సభ్యులతో కలసి చేశారు. కరోనా విపత్కర సమయంలో యాచకులకు, వీధి జంతువులకు ఆహారం లేకుండా అల్లాడిపోయినా హృదయ విశాదకర దృశ్యాలు చూశాం. అలాంటి సందర్భంలో ఆహారాన్ని రోడ్డు పక్కన ఉన్న యాచకులకు అందించారు. అనాధ ఆశ్రమాలు తగిన నిత్యావసర సరుకులు లేక అల్లాడుతుంటే వారి పరిస్థితిని తెలుసుకొని స్పాన్సర్స్ ద్వారా వారికి నిత్యావసర సరుకులు అందించడం చేశారు. Blood, oxygen, ventilator, food, plasma etc.. ఇలా ఎవరికి అవసరం వచ్చినా తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా సహాకారం అందించి, చాలామంది ప్రాణాలను కాపాడారు. కరోనా సమయంలో 24 గంటలు కరోనా బాధితులకు సహాయం చేసే పనుల్లోనే నిమగ్నమయ్యేవారు. భవిష్యత్తులో ఒక స్వచ్ఛంధ సంస్థ నిర్వహించి తద్వారా అనేక మందికి సేవలు అందించాలని కోరుకుంటున్నారు. అనేక సంస్థల నుంచి ప్రశంసా పత్రాలు, కరోనా వారియర్స్ గా గుర్తిస్తూ దాదాపుగా 80 సర్టిఫికేట్స్ అందుకున్నారు. సంగీత అనే పేద బాడీబిల్డర్ కు తన వంతుగా ఆర్థిక సహకారం అందించి, తనని మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లెలా ప్రోత్సహిస్తున్నారు. భవిష్యత్తులో మంచి పేరున్న డైరెక్టర్ గా ఎదగాలని, తాను అనుకున్న స్వచ్ఛంధ సంస్థ ఏర్పాటు చేసి ఇంకా ఎక్కువ మందికి సేవలు అందించాలని జనస్వరం న్యూస్ ద్వారా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.



# పెంచిన ఆర్టీసీ చార్జీలు వెంటనే తగ్గించాలి

తిరుపతి ( జనస్వరం ) : పెంచిన ఆర్టీసీ చార్జీలు వెంటనే తగ్గించాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నియోజకవర్గ హెడ్ కోటర్స్ చంద్రగిరి టవర్ క్లాక్ దగ్గర జిల్లా కార్యదర్శి దేవర మనోహర ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దేవర మనోహర మాట్లాడుతూ ప్రజలపై బాదుడికి బ్రాండ్ అంబాసిడర్ మరియు 31 కేసులు ఉన్న సీబీఐ దత్తపుత్రుడు, చెత్త పై కూడా పన్ను వేసి చెత్త పుత్రుడు అప్పెక్కడ పుడుతుంద నని వెతికే అప్పు పుత్రుడు జగన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్యులపై పెనుభారం మోపుతొందన్నారు. పెంచిన ఛార్జీలు తగ్గించుకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ గారికి, ఎమ్మార్వో మరియు ఎంపీడీవో గారికి సమర్పించారు.

రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిని గారు మాట్లాడుతూ ఎడ్లబండి దశనుంచి మెట్రో వరకు ఆధునిక దిశగా అడుగులు వేస్తున్న మనల్ని తిగిరి మళ్లీ అదే ఎడ్లబండి దశకు తీసుకెళ్తున్న వైసిపి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ తక్షణమే ప్రభుత్వం స్పందించి పెంచిన ధరను తగ్గించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఇదే విధంగా కొనసాగితే వైసీపీ ప్రభుత్వాన్ని ఓఎల్ఎక్స్ లో పెట్టుకోవాల్సి వస్తుంది అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంజీవి హరి, వినోద్ మరియు మండల నాయకులు మురళి, వేణు, ధరణి, ఐతేపల్లి సాయి, జనసేన సాయి, యువరాజ్, ఆశ, కిరణ్, శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay
9642067900

UPI id : janaswaram@ybl